## కూటమి ప్రభుత్వంపై వైఎస్ షర్మిల ఫైర్.. ఏమన్నారంటే?

మొదటి పేజి తరువాయి

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో కొత్త వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేసి వైద్య విద్యను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టాలని చూస్తున్నారా అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికే అందని ద్రాక్షలా వైద్య విద్య మారిందని, పేద విద్యార్థులకు మరింత దూరం చేసే ప్రణాళికలు ఏమైనా ఉన్నాయా? అని ఆమె అడిగారు. " గుజరాత్ పీపీపీ విధానంపై ఎందుకు అధ్యాయనం చేయాలని అనుకున్నారు?. జరుగుతున్న ప్రచారంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వెంటనే నోరు విప్పాలి. ప్రైవేటీకరణపై సమాధానం చెప్పాలి. కూటమి సర్కార్‌లో భాగస్వామ్య పక్షంగా ఉండి ఈ ఏడాది పులివెందుల, ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పాడేరులలో 5 కొత్త కాలేజీలలో వసతులను కల్పించలేమని, నిర్వహించడం సాధ్యపడదని, అదనపు సీట్లు కూడా అవసరం లేదని మెడికల్ బోర్డుకి లేఖ రాయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది" అని షర్మిల అన్నారు.పభుత్వ రంగంలో అదనపు సీట్లు వస్తుంటే ఏ రాష్ట్రమైనా వద్దనుకుకుంటుందా?, ఇది కూటమి సర్కారుకు సిగ్గుచేటు అని షర్మిల విమర్శించారు. "కొత్తగా 750 సీట్లు సమకూరకపోవడం మీ నిర్లక్ష్యం ఫలితమే. లక్షలు పోసి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకున్న పిల్లల భవిష్యత్‌ను అగమ్య గోచరంగా మార్చారు. విద్యార్థుల ఆశలను నీరు గార్చారు. మెడికల్ సీట్ల కోసం పక్క రాష్ట్రాల బాట పట్టేలా చేస్తున్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ విధానం పెట్టి వైసీపీ సర్కార్ మెడికల్ సీట్లను అమ్ముకుంటే ఆ విధానాన్ని రద్దు చేస్తామని మాట ఇచ్చిన కూటమి సర్కార్.. ఇప్పుడు అదే విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయి. కొత్త మెడికల్ కాలేజీల్లో వసతులను కల్పించి ఈ ఏడాది నుంచే వాటిని ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది" అని షర్మిల విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆమె స్పందించారు.

## సంపద సృష్టిస్తున్నాం...
## ప్రజలకు పంచుతాం : భట్టి విక్రమార్క

మొదటి పేజి తరువాయి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంపద సృష్టించే పనిలో నిమగ్నమైవుందని, ఆ సంపదను ప్రజలకు పంచుతామని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. 'పదేళ్ల పాటు కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో పోరాడారు. భారాస ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా, కాంగ్రెస్ కార్యకర్తలు భయపడలేదు' ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మరుసటి రోజు నుంచే హామీలు అమలు ప్రారంభించామని తెలిపారు. 'మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం ప్రతి నెలా రూ.400 కోట్లు చెల్లిస్తున్నాం. ఒకే విడతలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి చూపించాం. ప్రజల కోసం సంపద సృష్టిస్తున్నాం.. మళ్లీ ప్రజలకు పంచుతున్నాం' అని వివరించారు. 'సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని మరోసారి రుజువైంది. వెనుకబడిన కులాలకు కాంగ్రెస్ ఎంతో ప్రాధాన్యత ఇస్తోంది. కార్యకర్తల శ్రమ, త్యాగం వల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కష్టపడి పనిచేసిన వారిని పార్టీ ఎప్పుడూ గుర్తుపెట్టుకుంటుందని మరోసారి రుజువైంది. 2029లో రాహుల్ గాంధీ ఖచ్చితంగా ప్రధానమంత్రి అవుతారు' అని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జోస్యం చెప్పారు.

## విపక్షాలపై ప్రధాని మోదీ విసుర్లు

మొదటి పేజి తరువాయి

ముక్తి మోర్చ పార్టీని ఇంటికి సాగనంపే సమయం ఆసన్నమైందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆదివారం జంషెడ్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికార జేఎంఎంతోపాటు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆర్జేడీపై ఈ సందర్భంగా ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. తమను లక్ష్యంగా చేసుకుని అవినీతి కేసులు పెడుతుందంటూ బీజేపీపై అధికార జేఎంఎం నేతలు చేస్తున్న ఆరోపణలను ప్రధాని మోదీ ఎండగట్టారు.

### ఆప్ చేతిలో దెబ్బ తప్పదా..?

జార?ండ్‌లోని జేఎంఎం ప్రభుత్వం.. కాంగ్రెస్ స్కూల్ ఆఫ్ కరప్షన్‌లో శిక్షణ పొందిందని ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో తమకు ఏం జరిగిందో రాష్ట్ర ప్రజలకు బాగా అర్థమైందన్నారు. అందుకే భవిష్యత్తు గురించి వారంతా ఆలోచిస్తున్నారని చెప్పారు. ఈ హేమంత్ సోరెన్ ప్రభుత్వంలో ఉద్యోగాలు విక్రయించేందుకు పుట్టగొడుగుల్లా గ్యాంగులు వెలిశాయని విమర్శించారు. జార?ండ్ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో అక్రమ చొరబాట్లు ఒకటన్నారు. రాష్ట్రంలోని సంతాల్ పరిగణ, కొల్హన్ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉందని తెలిపారు. కానీ దీనిని ఒప్పుకునే పరిస్థితిలో అధికార పార్టీ మాత్రం లేదన్నారు. రాష్ట్రానికి ప్రధాన శత్రువులు జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలనేని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అధికారం అందుకొనే క్రమంలో ఓటు బ్యాంక్ రాజకీయాలకు ఆ యా పార్టీలు తెర తీశాయని ఆరోపించారు.

## అరెకపూడి గాంధీ నివాసానికి
## భారీగా చేరుకున్న పోలీసులు

మొదటి పేజి తరువాయి

ఈ ఏడాది చివరల్లో జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలొకి వస్తే.. ఎక్సైజ్ కానిస్టేబుళ్ల ప్రవేశం కోసం నిర్వహించిన పరీక్షల సందర్భంగా జరిగిన తొక్కిసలాటపై పలువురు మరణించారన్నారు. ఈ అంశంపై విచారణ జరిపిస్తామని జార?ండ్ ప్రజలకు ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అలాగే ప్రధాన మంత్రి జన్ మాన్ యోజన ద్వారా అదివాసీలకు బహుళ ప్రయోజనం చేకూరుతుందన్నారు. సెప్టెంబర్ 15వ తేదీన తొలి విడతలో భాగంగా ప్రధాన మంత్రి అవాస్ యోజన్ గ్రామీణ పథకం ద్వారా వేలాది మంది అర్హులైన లబ్దిదారులకు పక్కా ఇళ్లు లభిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### ముస్లింలను విడగొట్టేందుకే ఇంజనీర్ రషీద్ విడుదల

### అనుకూలించని వాతావరణం.. కారులో జంషెడ్‌పూర్‌కు..

జార?ండ్‌లోని స్టీల్ సీటి జంషెడ్‌పూర్‌లో ర్యాలీలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ రాంచీ చేరుకున్నారు. అక్కడి నుంచి జంషెడ్‌పూర్‌కు హెలికాప్టర్‌లో చేరుకోవాల్సి ఉంది. కానీ వాతావరణం అనుకూలించ లేదు. దీంతో రోడ్డు మార్గంలో ర్యాలీ ప్రాంతానికి ప్రధాని మోదీ చేరుకున్నారు. జార?ండ్ ముక్తి మోర్చకు చెందిన మాజీ సీఎం చంపయ్ సోరెన్ ఆ పార్టీని వీడి బీజేపీలో చేరిన సంగతి తెలిసిందే.

## వేలికి గాయమైనా పోటీలో పాల్గొన్నా: నీరజ్ చోప్రా

మొదటి పేజి తరువాయి

కేవలం ఒక్క సెంటీమీటర్ తేడాతో అగ్రస్థానాన్ని కోల్పోయాడు. అయితే ఆ సమయంలో చేయిగాయంతోనే పోటీలో పాల్గొన్నానని నీరజ్ సామాజిక మాధ్యమాల ద్వారా తెలిపాడు. గాయానికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. దాంట్లో ఎడమ చేతి ఉంగరపు వేలుపై పగులు ఉన్నట్లు కనిపిస్తోంది. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ ఈ సంవత్సరం ఎన్నో అనుభవ పాఠాలను నేర్చుకున్నానని నీరజ్ వెల్లడించాడు. "2024 సీజన్ ముగిసింది. ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే ఈ ఏడాది కాలంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఆటపరంగా, మానసికంగా మెరుగయ్యా. కొన్ని ఎదురుదెబ్బలు కూడా తగిలాయి. డైమండ్ లీగ్ కోసం ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు గాయపడ్డాను. ఎక్స్‌రే తీయిస్తే ఎడమచేతి ఉంగరపు వేలు విరిగినట్లు తేలింది. అది నాకు మరో సవాలు. నా టీమ్ సహాయంతో పోటీలో పాల్గొన్నా. ఈ ఏడాది ఇదే చివరి పోటీ. నా సొంత అంచనాలను అందుకోలేకపోయినప్పటికీ ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. 2024 నాకు మంచి అథ్లెట్‌గా పేరునిచ్చింది. నా వెంటే ఉండి నన్ను ప్రోత్సహించినందుకు అందరికీ కృతజ్ఞతలు. పూర్తిగా కోలుకుని ఫిట్‌గా తిరిగి రావాలనుకుంటున్నాను. మళ్లీ 2025లో కలుద్దాం' అంటూ నీరజ్ చోప్రా ఎక్స్ (ట్విటర్)లో రాసుకొచ్చాడు. నిరుడు జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్స్‌లోనూ నీరజ్‌కు రెండో స్థానమే దక్కింది. గజ్జల్లో గాయం ఇబ్బంది పెడుతున్నా నీరజ్.. నొప్పిని భరిస్తూనే పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్నాడు. పట్టువిడవకుండా ప్రయత్నించి రెండో స్థానంలో నిలిచి రజతం గెలిచాడు. టోక్యో ఒలింపిక్స్‌లోనూ ఇతడు స్వర్ణం సాధించిన సంగతి తెలిసిందే.

## మాట తప్పిన సన్నాసివి నువ్వు కాదా?..

మొదటి పేజి తరువాయి




ఈ రోజు నా మీద ఇష్టానుసారం మాట్లాడారు. నాకు మాట్లాడం రాదా? కానీ సంస్కారం అడ్డు వస్తోంది. నీ బుద్ధి, చరిత్ర, ఆలోచన అంతా కురచ. నువు వెంపలి చెట్టు అంత పెరిగావ్? నా అంత ఎత్తుకు నువ్వు పెరగలేవు. నా ఎత్తు గురించి ఆలోచన ఆపి రైతుల గురించి ఆలోచించు. రుణమాఫీ ఎక్కడ అయింది. చిల్లర మాటలు ఎందుకు. నీ కొండారెడ్డి పల్లి వెళ్లి ఆడుగుదాం పా? రుణమాఫీ అయిందో?. మాట తప్పిన సన్నాసివి నువ్వు కాదా?" అంటూ హరీశ్ రావు ఫైర్ అయ్యారు. రుణమాఫీ కానీ రైతుల వివరాలు తానే పంపిస్తానని, మాఫీ చేయాలని హరీశ్ రావు అన్నారు. "అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తా అన్నారు. ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ అంటున్నారు. రెండు లక్షల పైగా రుణం ఉన్న రైతులు మేము చెప్పినప్పుడు కట్టాలని వ్యవసాయ మంత్రి చెబుతున్నారు. వ్యవసాయ మంత్రిది ఒక మాట సీఎం రేవంత్ ఒక మాట. నీ గుండెల్లో నిద్రపోతున్న మిగతా రుణమాఫీ చేసే వరకు నీ గుండెల్లో నిద్ర పోతా. ఫోర్త్ సిటీ డ్రామాలు ఆపండి. కేసీఆర్ ఫార్మాసిటీ కోసం 12 వేల కోట్ల ఎకరాలు సేకరించి పెట్టారు. దాన్ని ఫార్మా సిటీ చేయకుండా ఫోర్త్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ చేయాలనుకుంటున్నారు. అధికారంలోకి వస్తే రైతులు భూములు రైతులకు ఇస్తాం అన్నారు. ఇవ్వండి. కాంగ్రెస్‌కు రెండోసారి గెలిచే సీన్ లేదు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఏపాటి వచ్చిందో ప్రజలకు తెలుసు. కౌశిక్ రెడ్డిపై నేనే దాడి చేపించానని రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారు. మనోళ్లే వాళ్ల ఇంటికి వెళ్లారు అన్నారు. ఇప్పుడు గాంధీ ఎవరి వాడు చెప్పండి" అని హరీశ్ రావు అన్నారు.

# అరికెపూడి గాంధీ ఎపిసోడ్..
# బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి మాస్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి



మా కార్యకర్తల జోలికి రావొద్దు. కార్యకర్తల జోలికి వస్తే చూస్తూ ఊరుకోం తాటతీస్తాం" అని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈరోజు(ఆదివారం) టీపీసీసీ నూతన అధ్యక్షుడిగా నిజామాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ హైదరాబాద్ గాంధీ భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి హరీష్‌రావుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "దూలం లెక్క పెరిగిన ఓ సన్నాసి రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని నాకు సవాల్ విసిరారు. ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం 23లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు వేశాం. రాజీనామా చేస్తా అన్నా.. ఆ సన్నాసి ఎక్కడ దాకున్నాడు. రూ. 2 లక్షలకు పైగా రుణం ఉన్నవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సన్న వడ్లకు రూ. 500బోనస్ ఇచ్చి ఆదుకుంటాం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 90రోజుల్లో 30వేల ఉద్యోగాలు కల్పిచ్చాం. 35వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చాం. మొదటి ఏడాదిలో 65 వేల ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఏది లేదు. ఆ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. రూ. 140కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలంపిక్స్‌లో ఒక్క పతకం రాకపోవడం అవమానకరం. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభిస్తున్నాం. త్వరలో రాష్ట్రానికి రీజనల్ రింగ్ రోడ్డు రాబోతుంది. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలు జోడెద్దుల్లా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మహేష్ గౌడ్ తనదైన పాత్ర పోషించారు. అసలైన ఫైనల్స్ 2029లో ఉన్నాయి. దేశంలో గెలిచి రాహుల్ గాంధీను ప్రధాని చేసినప్పుడే కాంగ్రెస్ పార్టీ అసలైన ఫైనల్ గెలిచినట్లు. 2029లో తెలంగాణ నుంచి 15మంది ఎంపీలను గెలిపించే వరకు ఎవరు విశ్రమించొద్దు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 38నెలలు టీపీసీసీ అధ్యక్షుడిగా పార్టీని ముందుకు తీసెకెళ్లానని తెలిపారు. ఇంద్రవెల్లిలో దళిత గిరిజన దండోరా పూరించి వెనక్కి తిరిగి చూడలేదని అన్నారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేశామని స్పష్టం చేశారు. రూ.10లక్షల ఆరోగ్య శ్రీ ఇచ్చి తమది పేదల ప్రభుత్వమని నిరూపించామని అన్నారు. 23లక్షల రైతుల ఖాతాల్లో రూ. 18వేల కోట్లు వేశామని గుర్తుచేశారు. తాను, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేశామని తెలిపారు. ప్రజలు తమ హామీలను విశ్వసించి అధికారం ఇచ్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు.

## కేజ్రీవాల్ రాజీనామా ప్రకటన అనంతరం స్పందించిన అతిషి...

మొదటి పేజి తరువాయి



మనీ లాండరింగ్ వ్యవహారంలో అరెస్టయి బెయిల్‌పై విడుదలైన సీఎం అరవింద్ కేజ్రీవాల్.. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రెండు రోజుల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని నిర్ణయిస్తామని ఆయన పేర్కొన్నారు. దీంతో అరవింద్ కేజ్రీవాల్ వారసులెవరనే ఓ చర్చ అయితే సర్వత్ర జరుగుతుంది. అరవింద్ కేజ్రీవాల్ వారసురాలు అతిషినే అని ఓ ప్రచారం అయితే సాగుతుంది. ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఆమె పేరును అరవింద్ కేజ్రీవాల్ ప్రకటిస్తారనే చర్చ సైతం నడుస్తుంది. 2013 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ గెలుపులో ఆమె కీలకంగా వ్యవహరించారు. అలాగే పార్టీ మేనిఫెస్టో రూపకల్పనలో అతిషి తనదైన ముద్ర వేశారు. దీంతో పార్టీలోనే కాదు.. ప్రభుత్వంలో సైతం అతిషి కీలకంగా వ్యవహరిస్తున్నారు. కేజ్రీవాల్ కేబినెట్‌లో అత్యధిక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న ఒకే ఒక్క మంత్రి అతిషి. ఆమె అజమాయిషీలో 11 మంత్రిత్వ శాఖలు ఉన్నాయి. దీంతో పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మకమైన వ్యక్తిగా అతిషి ఉన్నారని సుస్పష్టమవుతుంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ సీఎంగా అతిషిని ఎంపిక చేస్తారని ఊహాగానాలు ఊపందుకొన్నాయి.

అరెకపూడి గాంధీ నివాసానికి భారీగా చేరుకున్న పోలీసులు

స్వాతంత్ర్య దినోత్సవ వేళ.. త్రివర్ణ పతాకం..

ఇటీవల జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తాను జైల్లో ఉన్నానని.. ఈ నేపథ్యంలో త్రివర్ణ పతాకాన్ని అతిషి ఎగురవేస్తుందంటూ సీఎం కేజ్రీవాల్.. న్యూఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సెనాకు లేఖ సైతం రాసిన సంగతి తెలిసిందే. కానీ ఆ అవకాశాన్ని కేజ్రీవాల్ కేబినెట్లోని మరో మంత్రికి కల్పిస్తూ.. ఢిల్లీ ఎల్జీ నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.

ముస్లింలను విడగొట్టేందుకే ఇంజనీర్ రషీద్ విడుదల

కేజ్రీవాల్ రాజీనామా అనంతరం అతిషి స్పందిస్తూ.. బీజేపీపై ఆరోపణలు గుప్పించారు. బీజేపీ ఎన్నికలకు భయపడుతుందని విమర్శించారు. అందుకే ఆప్ నేతలపై తప్పుడు కేసులు నమోదు చేస్తుందని మండిపడ్డారు. ఆప్ నేతలను అరెస్ట్ చేసిన కేసుల్లో ఒక్క ఆధారాన్ని సైతం బీజేపీ చూపించలేక పోయిందని గుర్తు చేశారు. అందుకే ఢిల్లీ ప్రజలు బీజేపీపై ఆగ్రహంతో ఉన్నారని చెప్పారు. ఇప్పటికిప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తే బీజేపీకి ఒక్క సీటు కూడా రాదన్నారు. ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఆమ్ ఆద్మీ పార్టీ ఖాతాలో పడతాయని స్పష్టం చేశారు. ఇక సీఎం కేజ్రీవాల్ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జార?ండ్, మహారాష్ట్రతోపాటు నిర్వహించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

# సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా

మొదటి పేజి తరువాయి



ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేశారు. రెండు రోజుల్లోనే సీఎం పదవికి రాజీనామా చేయనున్నట్టు ఆయన వెల్లడించారు. జైలు నుంచి వచ్చిన రెండు రోజుల్లోనే కేజ్రీవాల్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తానని, తన భవిష్యత్తును ప్రజలే నిర్ణయిస్తారని మీడియాకు స్పష్టం చేశారు. తాను నిజాయితీగా ఉన్నానని భావిస్తే.. తనకు ఓటేసి మళ్లీ గెలిపించాలని కోరుతూ ఆయన ప్రకటన చేయడం సంచలనంగా మారింది. మహారాష్ట్రతో పాటు ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరిపించాలని కేంద్రానికి సవాల్ విసిరారు.రెండు రోజుల్లో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తా ఎన్నికల్లో ప్రజా తీర్పు వచ్చే వరకూ సీఎం పీఠంపై కూర్చోను..ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు కొద్ది నెలల్లోనే జరగనున్నాయి ప్రజాకోర్టులో న్యాయం కోసం ఎదురుచూస్తున్నాను.. ప్రజల ఆమోదంతోనే మళ్ళీ సీఎం పదవిని చేపడతాను' అని కేజ్రీవాల్ ప్రకటించారు తన స్థానంలో వేరొకరు సీఎంగా బాధ్యతలు చేపడతారని తెలిపారు సీఎం కేజ్రీవాల్. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయని, కానీ నవంబరులోనే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఢీల్లీ మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసిన సర్వోన్నత న్యాయస్థానం.. సీఎం క్యాంప్ ఆఫీసుకు వెళ్లరాదని, ఫైల్స్‌పై సంతకాలు చేయరాదని షరతు విధించింది. ఈడీ కేసులో వేరే ధర్మాసనం ఈ కండిషన్ పెట్టడంతో.. సీబీఐ కేసులో బెయిలిచ్చిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఆ నిబంధనలు తాము ఎత్తివేయలేమని పేర్కొంది. కానీ, ఆ ధర్మాసనం ఆదేశాలను తప్పుబట్టింది.దీంతో ఢిల్లీ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముందస్తు ఎన్నికలకు కేజ్రీవాల్ సిద్ధం కావడం కూడా చర్చనీయాంశమైంది. కేంద్రంలోని బీజేపీని ఢీకొట్టి మళ్ళీ ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకుంటామని కేజ్రీవాల్ ధీమాగా ఉన్నారు.అదే జరిగితే కేజ్రీవాల్‌ను ఆపడం ఎవరి తరమూ కాదని విశ్లేషకులు భావిస్తున్నారు. కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ ఇంకుమన్నారంటే..– కుట్రపై సత్యమే గెలిచిందని అన్నారు. దేశాన్ని బలహీన పరుస్తున్న, విభజిస్తున్న శక్తులపై తన పోరాటం ఆగదని ఆయన ప్రకటించారు. ఇక, తీర్పు సమయంలో సీబీఐ తీరుపై సర్వోన్నత న్యాయస్థానం సైతం కీలక వ్యాఖ్యలు చేసింది. పంజరంలో చిలుకలా ప్రవర్తించడం మానుకోవాలని హితవు పలికింది. సుదీర్ఘంగా జైలులో ఉంచడమంటే రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమేనని వ్యాఖ్యానించింది. ఇది రాజ్యాంగంలోని అధికరణం 21 కల్పించే వ్యక్తిగత స్వేచ్ఛకు విరుద్ధమని ధర్మాసనం స్పష్టంచేసింది. ఢిల్లీ మద్యం పాలసీ వ్యవహారంలో కేసు నమోదు చేసిన తర్వాత 22 నెలలు మౌనంగా ఉన్న సీబీఐ..ఈడీ కేసులో ఆయనకు బెయిలొస్తున్న తరుణంలో క్రియాశీలకంగా మారడాన్ని తప్పుబట్టింది.ఈ పరిణామాలతో ఢిల్లీ రాజకీయాలు ఒక్కసారిగి వేడెక్కాయి.

## తమ ప్రభుత్వం ఇప్పటికే 30వేల ఉద్యోగాలు భర్తీ చేసిందన్న రేవంత్‌రెడ్డి..

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా గాంధీభవన్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. పార్టీ అధిష్ఠానం ఎంతో నమ్మకంతో మహేశ్ కుమార్‌కు కీలక బాధ్యతలు అప్పగించిందన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా తాను 38 నెలలపాటు ప్రజల తరపున పోరాడినట్లు సీఎం రేవంత్ చెప్పారు. ప్రభుత్వం, పార్టీ జోడెద్దులుగా సాగాలనే ఉద్దేశంతో అధిష్ఠానం బలహీన వర్గాలకు చెందిన మహేశ్‌కుమార్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షునిగా ఎంపిక చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నూతన పీసీసీ అధ్యక్షుని ఆధ్వర్యంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల్ని జనంలోకి తీసుకెళ్తామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు చేస్తోందన్నారు సీఎం రేవంత్. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పంద్రాగస్టులోపే రూ.2 లక్షల రుణమాఫీ చేసి చూపించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వ్యవసాయ రుణం రూ.2 లక్షలకు పైగా ఉన్న రైతులు భయపడొద్దని, అందరికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. రుణమాఫీ చేస్తే రాజీనామాకు సిద్ధమన్న హరీశ్‌రావు సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ మరోసారి సవాల్ విసిరారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోతేనే యువతకు ఉద్యోగాలు వస్తాయని చెప్పామన్నారు సీఎం రేవంత్. తమ ప్రభుత్వం ఇప్పటికే 30వేల ఉద్యోగాలు భర్తీ చేసిందన్న రేవంత్‌రెడ్డి.. ఈ ఏడాది చివరి నాటికి మరో 35 వేల ఉద్యోగ ప్రకటనలు చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క ఏడాదిలోనే 65వేల నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ కార్యకర్తల జోలికి ఎవరైనా వస్తే ఉపేక్షించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. అరెకపూడిగాంధీ, కౌశిక్‌రెడ్డి వ్యవహారంపై పరోక్షంగా స్పందించిన రేవంత్.. మా ఇంటికి వస్తామని బెదిరిస్తే, మావారే వెళ్లి వారి పనిపట్టారన్నారు. మహేశ్‌కుమార్‌గౌడ్ సౌమ్యుడు అని ఎవరైనా తోకజాడిస్తే.. ఆయన వెనుక తానున్నానన్న విషయం మరచిపోవద్దని స్పష్టం చేశారు సీఎం రేవంత్. కాగా, ఇప్పటివరకు జరిగిన ఎన్నికలు, విజయాలు సెమీఫైనల్స్ మాత్రమేనని రేవంత్ స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసినప్పుడే మనం ఫైనల్స్‌లో విజయం సాధించినట్లు అని.. అప్పటివరకు




విశ్రమించవద్దని పిలుపునిచ్చారు. 1994 నుంచి రాష్ట్రంలో ప్రతిపార్టీ రెండుసార్లు చొప్పున గెలిచిందని, కాంగ్రెస్ కూడా కచ్చితంగా వరసగా రెండుసార్లు అధికారంలోకి వస్తుందని సీఎం రేవంత్ ధీమా వ్యక్తం చేశారు.

### మేం ఎవరి జోలికి వెళ్లం..
### ఎవరైన వస్తే మాత్రం ఊరుకోం: సీఎం రేవంత్‌రెడ్డి

మహేశ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని చెప్పారు. మహేశ్ కుమార్ గౌడ్ సౌమ్యుడు అనీ.. ఆయన వెనున తాను ఉంటానని చెప్పారు. అయితే.. కాంగ్రెస్ నాయకులు ఎవరి జోలికి వెళ్లరు కానీ.. తమ కార్యకర్తలు, నాయకుల జోలికి వస్తే మాత్రం ఊరుకోరు అన్నారు. రా చూసుకుందాం అంటూ కౌశిక్ రెడ్డి ఎందుకు సవాల్ చేశాడంటూ ప్రశ్నించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు రాజీనామా సవాల్ అంశాన్ని కూడా ప్రస్తావించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇందిరమ్మ రాజ్యంలో వ్యవసాయం దండుగ కాదు.. పండుగ అని నిరూపించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే రైతులకు రుణమాఫీ చేశామన్నారు. అలాగే ఆరు గ్యారెంటీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించార్నారు. రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేసి చూపించామన్నారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రాజీవ్ ఆరోగ్య శ్రీని రూ.10లక్షలకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తే హరీశ్‌రావు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారని చెప్పారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాజీనామా సవాల్ చేసిన హరీశ్‌రావు ఇప్పుడు ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. రాజీనామా చేయకుండా దాక్కున్నారంటూ ఎద్దేవా చేశారు. రుణమాఫీ అయిన రైతుల వివరాలను హరీశ్‌రావుకి పంపిస్తామనీ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇక హరీశ్ రావు సవాల్‌ను పాటించాలని అన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ మావల్లే
## ఆగింది - మాజీమంత్రి బొత్స

మొదటి పేజి తరువాయి

వైసిపి ప్రభుత్వ హయాంలో తాము స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకం అని కేంద్రానికి చెప్పడం వల్లే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగలేదని అన్నారు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం ఉన్న సమయంలో కేంద్రంలో ఎన్డీఏకు ఎక్కువ బలం ఉందని.. ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ఈ ప్రైవేటీకరణ ఆపాలన్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ఈ ప్రైవేటీకరణ ని ఆపాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి కూడా ప్రైవేటీకరణకు ఎందుకు అడుగులు పడుతున్నాయని ఆయన ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ కోసం వేల ఎకరాల భూములను రైతులు త్యాగం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కుట్రలు చేస్తున్నారని బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. దీనిపై ఏపీ ప్రభుత్వ వైఖరి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు బొత్స. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడాలని డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లకు వేతనాలు పెంపుదల చేయాలి



రేపల్లె సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : ఆర్టీసీ ప్రవేట్ హెయిర్ బస్ డ్రైవర్లకు వేతనాలు పెంచాలని బస్ పాస్ లు ఇవ్వాలని సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ డిమాండ్ చేశారు .స్థానిక సిఐటియు కార్యాలయంలో రేపల్లె ఆర్టీసీ డిపో పరిధిలో పనిచేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్ల మరియు వర్కర్ల యూనియన్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు బాపట్లజిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ రేపల్లె డిపో పరిధిలో హైర్ బస్ డ్రైవర్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు.పెరుగుతున్న ధరల్లో భాగంగా డ్రైవర్లకు వేతనాలు పెంపుదలు చేయాల్సి ఉన్నప్పటికీ.గత వేతనాలు ఒప్పందం ముగిసి 6నెలలు గడిచింది,రేపల్లె డిపో పరిధిలో ప్రైవేట్ బస్ డ్రైవర్ల వేతనాలుపెంపుదల కోసం యజమానులకు యూనియన్ గా వినతిపత్రాలు అందజేస్తామని,సానుకూలంగా స్పందించి వేతనాలు పెంపుదాల చేయటానికి యజమానులు పూనుకోవాలని,లేని నేపథ్యంలో ఆందోళన నిర్వహిస్తామని అన్నారు,రేపల్లె డిపో పరిధిలో హైర్ బస్ డ్రైవర్లకు ఒక్కో బస్ కి ఇద్దరు డ్రైవర్లకి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జీవో ప్రకారం బస్ పాసులు ఇవ్వాలని అన్నారు.యజమానులు డ్రైవర్లకు ఉద్యోగభద్రత కల్పించేలాగా వ్యవహరించాలని,బస్ రిపేర్లు అప్పుడు ప్రమాదాలు జరిగినా సందర్భంలో కోడా డ్రైవర్లకు వేతనము,ఖర్చులు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మదర్ థేరిస్సా హైర్ బస్ యూనియన్ నాయకులు ఎల్.వెంకట్,సుబ్రహ్మణ్యం,భాను,ఇమ్రాన్, సాయి తదితరులు పాల్గొన్నారు...

## పేకాట ఆడుతున్న ఏడుగురు అరెస్ట్ 16 వేల 150 రూపాయలు స్వాధీనం



రేపల్లెసెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : నగరం మండలం ఏలేటి వారి పాలెం సపోటా తోటలో పేకాట ఆడుతున్నారని రాబడిన సమాచారంతో నగరం ఎస్సై భార్గవ్ సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి16,150 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు .వీరిని కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. గ్రామాలలో ఎవరైనా పేకాట కోడిపందాలు ఇతర జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్సై భార్గవ్ తెలిపారు ...

## మండల సభ్యత్వ నమోదు వేగవంతం చెయ్యాలి



చొప్పదండి,సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : చొప్పదండి మండల రూరల్ శాఖ మండల అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్నకొండ గ్రామంలో 134వ బూత్ లో సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ,సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూంరెడ్డి,మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి గంకిడి వెంకటరమణా రెడ్డి,గొల్ల గట్టయ్య సీనియరు నాయకులు జుంగోని తిరుపతి గౌడ్,దొంతిసారపు సంపత్,మొగిలి మహేష్,సాయిల్ల రవి,ఐలయ్య,శక్తి కేంద్ర ఇంచార్జులు,బూత్ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## “ఈనెల 24న పాలమూరులో ధర్మం గెలిచిన సభ

### కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు విజయ్



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : సామాజిక న్యాయం కోసం 30 సంవత్సరాలుగా చేసిన పోరాటం ఫలించి ఎస్సీ వర్గీకరణ కొరకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో ఈనెల 24న పాలమూరులో ధర్మం గెలిచిన సభను నిర్వహిస్తున్నట్లు వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు విజయ్ ఆదివారం ఆయన వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ కొరకు 1994 నుంచి ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో నేటి వరకు ఎన్నో విధలైన పోరాటాలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం సహకారం తో సుప్రీంకోర్టు తీర్పు తో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు అనుమతి లభించిన సందర్భంగా ఏబిసిడి వర్గీకరణ సామాజిక న్యాయం కోసం చేసిన న్యాయబద్ధమైన పోరాటాన్ని గుర్తించి సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణకు అనుమతులు వచ్చినందున ఈ విజయాని సాధించడం కోసం ఎంతోమంది మాదిగ అమరవీరులు ప్రాణ త్యాగాలను చేశారు.మాదిగ అమరవీరులకు ఉద్యమాభివందనాలు చెల్లిస్తూ అభినందన సభ “24 సెప్టెంబర్2024 మంగళవారం రోజు అంబేద్కర్ కళాభవనము మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఈ ధర్మం గెలిచిన సభకు మాదిగ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్ జిల్లా అధ్యక్షులు అమరచింత విజయ్, కిన్నెర మహేందర్, అర్జున్ కుమార్, డి ఎస్ చంద్రశేఖర్, కురుమన్న, గోపాల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి పథకాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే ధూళిపాళ్ల.



పొన్నూరు సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : చేబ్రోలు మండలం వేజండ్ల గ్రామ ప్రజల త్రాగునీటి సమస్యను తీర్చేందుకు సుమారురరూ.8 లక్షల రూపాయలతో నిర్మించిన 2 మంచి నీటి బోర్లను పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గ్రామాల్లోని ప్రతి సమస్యను ఇచ్చేందుకు ప్రభుత్వానిధులను మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ధూళిపాళ్ల హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైలా వెంకట రామరాజు,మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మి నారాయణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఖాసిం , మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఇనైతుల్లా, యూనిట్ ఇంచార్జులు గిరుబోయిన బసవయ్య , కుమార్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వేజండ్ల సుధాకర్ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆలూరి సుబ్బయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు ఎండూరి అనిల్ కుమార్ , గుంటూరు జిల్లా తెలుగు యువత కార్యదర్శి దాసరి రాజేష్ ,బూత్ కన్వీనర్లు మోపర్తి అనిల్ కుమార్ ,దానబోయిన శ్రీనివాసరావు ,దొడ్డక వెంకటరావు,మల్లంపాటి నాగ భూషణం,షేక్ ఖాదర్ భాషా, షేక్ సిలార్ , షేక్ షఫాయుద్దీన్,గంజి రవి, తెలుగుదేశం పార్టీ నాయకులు గవిని రవీంద్ర ,వార్డు మెంబర్లు షేక్ నసీమూన్( బషీద్) ,పఠాన్ గౌస్ ఖాన్ ,షేక్ ఇలహీ ,దాసరి నిర్మల ,రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ, మండల తెలుగుదేశం - జనసేన - బీజేపీ పార్టీల, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ఇంజినీర్స్ డే వేడుకలు.





పొన్నూరు సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : జీవితంలో ప్రతి విద్యార్థి కూడా విలువలతో కూడిన విజయం సాధించడం ముఖ్యమని కర్ణాటక టుంకూర్‌లోని సీవోపీపీఆర్ఆర్ఓడీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ హెచ్‌జీ చంద్రశేఖర్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ప్రఖ్యాత ఇంజినీరు, భారతరత్న అవార్డు గ్రహీత మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజినీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక టుంకూర్‌లోని సీవోపీపీ ఆర్ఆర్ఓడీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ హెచ్‌జీ చంద్రశేఖర్ మాట్లాడుతూ మన దేశ భవిష్యత్, అభివృద్ధి మొత్తం యువత మీదే ఆధారపడి ఉందన్నారు. యువత తమ ఆలోచనలకు పదును పెట్టి సరికొత్త ఆవిష్కరణలకు పూనుకోవాలన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదవకుండా ఇష్టంతో



ప్రయోగాలు చేయడం వలన సమాజంలో ఉన్న సమస్యలకు ఇంజినీరింగ్ రంగం ద్వారా పరిష్కారం వెతికి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చన్నారు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, రవాణా రంగం, తయారీ రంగం, వ్యవసాయం, ఆటో మొబైల్.... ఇలా ఏ రంగం తీసుకున్నా అందులో ఇంజినీర్ల పాత్రే ఎక్కువగా ఉంటుందన్నారు. కొత్త ఆవిష్కరణలతో ముందుకు రండి : కర్ణాటకలోని టుంకూర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎం.వెంకటేశ్వర్లు విద్యార్థులందరూ సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు రావాలని కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన కర్ణాటకలోని టుంకూర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి వారికొచ్చే ఆలోచనలలో ఒక్కటైనా ఆచరణలోనికి తీసుకురాగలిగితే అద్భుతాలు సృష్టించవచ్చునన్నారు. విద్యార్థులందరూ వారి ఆలోచనలను స్టార్టప్స్‌గానో, కంపెనీలతో అసోసియేట్ అవ్వడమో చేసి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. సమాజానికి, ప్రజలకు ఉపయోగపడే వినూత్న ఆలోచనలు చేసే ఇంజినీర్లకు ఉజ్వల భవిష్యత్తు ఎప్పటికీ ఉంటుందన్నారు. భారతీయ ఇంజినీరింగ్ విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకుంటే ప్రపంచ దేశాలను శాసించే సదావకాశం మన ముంగిట ఉంటుందన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ ముందుగా సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించాలన్నారు. ఆ తర్వాత సమస్యను ఏ విధంగా పరిష్కరించగలమో ఆలోచించాలన్నారు. విద్యార్థులందరూ నిర్వహణ నైపుణ్యాలు, కమ్యూనికేషన్, టెక్నాలజీలను అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ప్రపంచం ఇంత వేగంగా ముందుకెళ్తుందంటే దానికి కారణం ఇంజినీర్లేనని పేర్కొన్నారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ విద్యార్థులందరూ మోక్షగుండం విశ్వేశ్వరయ్యలాగా రోజుకు 16 గంటలు కష్టపడాలన్నారు. ప్రస్తుతం దేశానికి మిలియన్ల మంది ఇంజినీర్ల అవసరం ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సరికొత్త టెక్నాలజీలను వినియోగించాలన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకమని, ఇంజినీరింగ్ విద్యార్థులంతా మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని సరికొత్త టెక్నాలజీలను ఆవిష్కరించాలన్నారు. అప్పుడే మోక్షగుండం విశ్వేశ్వరయ్య కన్న కలలు, ఆశయాలు సాకారమవుతాయన్నారు. విద్యార్థులు నిరంతరం కొత్త కోర్సులు నేర్చుకుంటూ ఉండాలన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడుతూ ఇరిగేషన్ బ్లాక్ సిస్టమ్ అనే నూతన విధానాలను తీసుకువచ్చి వృర్థమైన నీటిని నిల్వచేసి తిరిగి ఉపయోగించే విధంగా విశ్వేశ్వరయ్య కృషి చేసారని కొనియాడారు. విశ్వేశ్వరయ్య సివిల్ ఇంజినీరుగా, ఆర్థికవేత్తగా, నీటి యాజమాన్య నిపుణుడిగా, డ్యాముల నిర్మాతగా, స్టేట్స్‌మన్‌గా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించి దేశాభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. ఆటోమేటిక్ స్లూయిజ్ గేట్లను కనుగొన్నది ఆయనేనని, ఆ గేట్లు ఇరిగేషన్ వ్యవస్థలో పెను విప్లవంగా నిలిచాయన్నారు. ఇప్పటికీ ఇదే పరిజ్ఞానాన్ని జలాశయాల నిర్మాణంలో వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన తన ఆలోచనలతో దేశానికి ఎంతో సేవ చేశారని, నీటి పారుదల వ్యవస్థలో దేశానికి తిరుగులేని పరిజ్ఞానాన్ని అందించారని పేర్కొన్నారు. ఈయన జన్మదినాన్ని మనదేశంతో పాటు శ్రీలంక, టాంజానియా దేశాలు కూడా ఈరోజును ఇంజనీర్స్ దేగా జరుపుకుంటారని తెలియజేసారు. ఇంజనీర్స్‌డేను పురస్కరించుకుని విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు అతిథులను ఆకట్టుకుంది. అత్యుత్తమంగా రూపొందించిన ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. పరిశోధన పత్రాలు సమర్పించిన అధ్యాపకులకు ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్ర కుమార్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చివరి మైలు వరకు న్యాయం చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యం.

-వరద ప్రభావం పడిన ప్రతి బాధితున్నీ ఆదుకుంటాం

-అత్యంత పారదర్శకంగా నష్ట వివరాల నమోదు

-డేటా రీవెరిఫికేషన్‌తో పాటు సూపర్వైజరీ చెక్ ప్రక్రియనూ చేపడుతున్నాం

-రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) :వరద ముంపు ప్రభావంపడిన ప్రాంతాల్లో చివరి మైలు వరకు న్యాయం చేయాలనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని.. ప్రతి బాధితునికీ అండగా నిలిచేందుకు చేస్తున్న కృషిలో భాగంగా అత్యంత పారదర్శకంగా నష్ట వివరాల నమోదుతో నివేదికలను రూపొందిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ అన్నారు. పొరపాట్లకు తావులేకుండా నష్ట వివరాలతో నివేదికల రూపకల్పనలో భాగంగా చేపడుతున్న రీవెరిఫికేషన్, సూపర్వైజరీ చెక్‌తో పాటు ముంపు ప్రభావం ఎక్కువగా ఉన్న వార్డు సచివాలయాల పరిధిలో డేటా క్రాస్ చెక్ ప్రక్రియపై మంత్రి నారాయణ అధ్యక్షతన ఆదివారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశాలు జరిగాయి. తొలుత ప్రత్యేక అధికారులతోనూ తర్వాత ఎన్యూమరేషన్ బృందాలతోనూ సమావేశం నిర్వహించారు. పురపాలక శాఖ డైరెక్టర్ ఎం.హరినారాయణన్, విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర తదితరులు హాజరైన ఈ సమావేశాల్లో అత్యంత పారదర్శకత, జవాబుదారీతనంతో నష్ట వివరాలతో నివేదికల రూపకల్పనపై చర్చించారు. రీవెరిఫికేషన్, సూపర్‌చెక్‌కు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి నారాయణ అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

### రీవెరిఫికేషన్‌కూ అత్యంత ప్రాధాన్యం:

ముంపు ప్రభావం పడిన ప్రతి ఇంటినీ సందర్శించి, నష్ట నమోదు చేయడం జరిగిందని.. విజయవాడ అర్బన్ పరిధిలో 4,036 మంది ఎన్యూమరేటర్లతో దాదాపు 1,75,000 గృహాలకు సంబంధించి ఎన్యూమరేషన్ చేయడం జరిగిందని.. అయితే ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఏ ఒక్కరూ మిగిలిపోకుండా నివేదికలు రూపొందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో రీవెరిఫికేషన్ ప్రక్రియకూ అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. నష్టపోయిన ప్రతిఒక్కరినీ ఆదుకోవాలనే ప్రభుత్వ ఉద్దేశాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది నిబద్ధతతో కృషిచేయాలని సూచించారు. గ్రౌండ్‌లోకి నీళ్లువచ్చిన అపార్ట్‌మెంట్లకు సంబంధించి ప్రతి అంతస్తులోని కుటుంబాలను కూడా ఎన్యూమరేషన్ చేయడం జరుగుతోందన్నారు. కింద నీళ్ల రావడంతో పైఅంతస్తుల్లో ఉన్నవారు సైతం ఇబ్బందికి గురయ్యారని, జీవనోపాధి దెబ్బతిందని, ఇలాంటి వారికి కూడా తగిన సహాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ వివరించారు. రీవెరిఫికేషన్, సూపర్వైజరీ చెక్ ప్రక్రియలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది సందేహాలను మంత్రి నారాయణతో పాటు పురపాలక శాఖ డైరెక్టర్ ఎం.హరినారాయణన్, విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన నివృత్తి చేశారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కేవీ సత్యవతి, వార్డు ప్రత్యేక అధికారులు, ఎన్యూమరేటర్ బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభిరామ్ అపార్ట్మెంట్లో అన్నప్రసాద కార్యక్రమం



హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : హసన్ పర్తి మండల కేంద్రంలోని అభిరామ్ అపార్ట్మెంట్లో వినాయకుని మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు, హాజరై వినాయకునికి పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రెసిడెంట్ పాపిశెట్టి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ కనపర్తి కిరణ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ తాళ్ల మధుకర్, అపార్ట్మెంట్ సభ్యులు పొన్నాల రామయ్య రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్, సంపత్ రెడ్డి, పాపిశెట్టి కిరణ్,బాలరాజ్ మరియు ఫార్చ్యూన్ రెసిడెన్సి అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ బొక్క కుమార్, ప్రధాన కార్యదర్శి జనగాని శివకుమార్, మహేందర్ రాజ్, ట్రెజరర్ శ్రీధర్ ఈశ్వర్, జనార్దన్ రెడ్డి, ఫార్చ్యూన్ హిల్స్ అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ చెన్నూరి కిషోర్ కుమార్,మెరుగు కిషన్, లక్ష్మీనారాయణ,తదితరులు కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

## బంట్వారం మండల కేంద్రంలోని యాచారంలో కొలువుదీరిన గణనాధులను దర్శించుకున్నా

### శారద హాస్పిటల్ డైరెక్టర్ కొప్పుల రాజశేఖర్, నియోజకవర్గ బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు,..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : బంటారం మండల పరిధిలోని యాచారం గ్రామంలో కొలువుదీరిన గణనాథుని దర్శించుకున్న శారద హాస్పిటల్ డైరెక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి బిజెపి వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు పూజలు నిర్వహించారు వికారాబాద్ పట్టణ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, బంట్వారం మండల పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్, మాజీ ఎంపీటీసీ శరణ రెడ్డి, మాజీ సర్పంచులు బల్వంత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, యాదగిరి, శ్రీను, ఆనంద్ నాయకులు ఆశిరెడ్డి గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17న. తెలంగాణ విద్రోహ దిన సభను విజయవంతం చేయండి....

### ఈ నరేష్.డివిజన్ కార్యదర్శి సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ.....




రామగుండం సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : సెప్టెంబర్ 17న. గోదావరిఖని ఐఎఫ్టీయు కార్యాలయంలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విద్రోహ దినం సదస్సు ను నిర్వహించడం జరుగుతుందని ,ఈ సదస్సులో అధిక సంఖ్యలో పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి ఈ నరేష్ కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వామ్య రాచరికం బానిసత్వం పై తిరగబడి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం వీరోచితంగా సాగిందన్నారు.నైజాం రజాకారు మూకల జమీందారీ ఆగడాలపై సమరం సమరశంఖం పూరించి, నైజాం ప్రభువు భూస్వాముల జమీందారులు గ్రామీణ ప్రాంతాన్ని రైతాంగాన్ని తమ గుప్పిట పట్టుకొని ఆధిపత్యం చూపించారని ,ఈ రాజరికపు పడగ నీడలో ప్రజలు నరకయాతనను అనుభవించేవారన్నారు. ఆ వీరోచిత పోరాటం నైజాం రజాకారులకు వ్యతిరేకంగా జమీందారు విధానానికి వ్యతిరేకంగా సాగి, మూడువేల గ్రామాల్ని బానిసత్వం నుంచి విముక్తి చేసిందన్నారు.10 లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంచి పెట్టిందని, వెట్టి చాకిరిని రద్దు చేసిందని, కౌలు రైతులకు హక్కులు కల్పించిందని, వీర తెలంగాణ సాయుధ పోరాటంలో 4,000 మంది,గెరిల్లా యోధుల త్యాగాలతో కమ్యూనిస్టు వీరుల రక్తంతో తెలంగాణ నేల పులకించిందన్నారు . తెలంగాణ రైతంగ వీరోచిత పోరాటాన్ని నీరుగాచడానికి కమ్యూనిస్టు పార్టీని దాని నాయకత్వాన్ని దెబ్బ తీయాలనే ఉద్దేశంతో ఆనాడు నిజాం రాజు -నెహ్రూ మధ్య జరిగినటువంటి రాజ ఒప్పందంతో పటేల్ సైన్యాలు సెప్టెంబర్ 17న. తెలంగాణకు వచ్చాయని, ఈ విధంగా ప్రజా విముక్తి పోరాటానికి విద్రోహం చేసినటువంటి కుట్రన్నారు.ఈ యొక్క చీకటి రోజు ను విద్రోహ దినంగా పాటిస్తు, ప్రతి సంవత్సరం సిపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పిలుపులో భాగంగా గోదావరిఖని ఐఎఫ్టీయు కార్యాలయంలో 17-సెప్టెంబర్-2024న. సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఈ యొక్క సదస్సులో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె రాజన్న, ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ క్రిష్ణ , ఐఎఫ్టీయు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకన్న, పార్టీ జిల్లా నాయకులు బి.అశోక్ ,చిలుక శంకర్ లులి వక్తలుగా పాల్గొంటున్నారని, సదస్సుకు పార్టీ సభ్యులు సానుభూతిపరులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మియాపూర్ బి కే ఎంక్లేవ్ లో ఓ వ్యక్తి చెట్టుకి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : శేర్లింగంపల్లి మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బి.కె ఎంక్లేవ్ ఓ వ్యక్తి చెట్టుకి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా, ఉదయం సున్నిపెంట గ్రామానికి సంబంధించిన ఎస్కే రఫీ తండ్రి మెహబూబ్ భాష, వయసు 29 సంవత్సరాలు వృత్తి ఆటో డ్రైవర్, ఇతడు నాలుగు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకోవడం జరిగింది. ఇతడు తన భార్యతో దూరంగా ఉంటూ జీవనం సాగిస్తున్నారు, భార్య శ్రావణి మియాపూర్ నందు ప్రైవేటు ఉద్యోగం చేయుచున్నది, ఇతనికి ఇతని భార్యకి కొన్ని గొడవల కారణం చేత దూరంగా ఉంటున్నారు, తన భార్యకి నచ్చజెప్పి తీసుకుని వెళ్దామని మియాపూర్ కి వచ్చి తన భార్యతో గొడవపడి బి.కె ఎంక్లేవ్ సమీపంలోని చెట్టుకి ఉరివేసుకొని చనిపోవడం జరిగింది ఇట్టి విషయముపై మియాపూర్ పోలీస్ స్టేషన్,లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుంది..

## ధారూర్ మండల పరిధిలోని ఎబ్బనూర్, రుద్రారం గ్రామంలోని హనుమాన్ మందిరంలో విగ్నేశ్వరుని కి ప్రత్యేక పూజలు

### శారద హాస్పిటల్ డైరెక్టర్ కొప్పుల రాజశేఖర్, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు పూజ కార్యక్రమంలో పాల్గొన్నార



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : దారూర్ మండల పరిధిలోని ఏబ్బనూర్ మరియు రుద్రారం గ్రామాలలో నవరాత్రి ఉత్సవాల భాగంగా విగ్నేశ్వరుని సన్నిధిలో చేరి మొక్కులు తెచ్చుకున్నారు ఈ సందర్భంగా శారద హాస్పిటల్ డైరెక్టర్ మాట్లాడుతూ బొజ్జ గణపయ్య వారి సన్నిధిలో వినాయక పండుగ ఘనంగా జరుపుకున్న ఇబ్బనూరు రుద్రారం గ్రామస్తులకు గణేష్ నిమజ్జనం సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. బిజెపి వికారాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ వడ్ల నందు మాట్లాడుతూ నిమజ్జనంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో నిమజ్జనం కార్యక్రమంలో ఆడుతూ పాడుతూ ఆటపాటలతో నిమజ్జనం జరపాలని ఆయన అన్నారు. వికారాబాద్ పట్టణ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, ధారూర్ మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షులు రమేష్, మాజీ సర్పంచులు రాంచెంద్రయ్య, యాదగిరి, శ్రీను, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో గణనాథులను దర్శించుకున్న సినీ నిర్మాత

-12 మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

-23 మండపాల వద్ద రెండు కేజీల లడ్డు ప్రసాదం వినాయక చిత్రపటాలు పంపిణీ

-పట్టణ యువకులతో కలిసి భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న మహంకాళి శ్రీనివాసులు



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : ప్రముఖ సినీ నిర్మాత గద్వాల పట్టు చీరల వ్యాపారస్తులు అమరచింత నివాసి మహంకాళి శ్రీనివాసులు ఆదివారం అమరచింత పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని 23 మండపాల వద్ద ప్రతిష్టించిన వినాయకులకు ప్రత్యేక పూజలు చేశారు. నిమజ్జనం సందర్భంగా ఆయన పట్టణంలోని 12 మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. 23 వినాయక మండపాల దగ్గర నిర్వాహకులకు రెండు కేజీల లడ్డు ప్రసాదం వినాయక చిత్రపటాలను పంపిణీ. అంతకుముందు మహంకాళి శ్రీనివాసులు పట్టణ యువకులతో కలిసి భారీ బైకు ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణంలోని బీసీ కాలని లోని గణేష్ నగర్ లో గణేష్ కమిటీ నిర్వాహకులు క్యామ శ్రీను, జాల్గీ నరసింహ, పారుపల్లి సురేష్, సాయి కుమార్, శ్రీకాంత్, తిరుమల రమేష్, చిన్ని సీతారాములు, తెలుగు తిరుమలేష్ మహంకాళి శ్రీనివాసులును గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మహంకాళి శ్రీనివాసులు మాట్లాడుతూ తన సొంత గ్రామంలో వినాయకులను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా యువకులు సహకరించాలని ఎలాంటి సంఘటనలు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలని కోరారు. భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజించి వినాయకుని కృపకు పాత్రులు కాగలరని పట్టణ ప్రజలకు,యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతన్న పారుపల్లి ఉషన్న తిరుమలేష్ తిరుమల్ నరసింహ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మోమిన్ పేట్ మండలం మేకవనంపల్లి, బూర్గుపల్లిలో కొలువుదీరిన గణనాధులను దర్శించుకున్న

### శారద హాస్పిటల్ డైరెక్టర్ కొప్పుల రాజశేఖర్, నియోజకవర్గ బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : మోమిన్పేట్ మండల పరిధిలోని మేక వనం పల్లి, బూరుగుపల్లి గ్రామాలలో కొలువుదీరిన గణనాథుని పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, మోమిన్ పేట్ మండల బీజేవైఎం అధ్యక్షులు ఆశిరెడ్డి, మర్పల్లి మండల పార్టీ అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు యాదవ రెడ్డి, యాదగిరి, శ్రీను, ఆనంద్, మర్పల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర లక్ష్మణ్, రామ్ మైపాల్ రెడ్డి, పాశం అంజన్న, యువనాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాళ్ళ తో కలిసి పలు వినాయక మండపాలను సందర్శించిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్....



రామగుండం సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ అన్న ఆదేశాల మేరకు,పలు డివిజన్లో కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాళ్ళ తో కలిసి పలు వినాయక మండపాలను సందర్శించిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్సతీమణి మనాలి ఠాగూర్.పలుచోట్ల అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ ఆదివారం పలు డివిజన్ లో వినాయక చవితి ని పురస్కరించుకొని గణపతి మండపాలను ఏర్పాటు చేసి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి,ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులకు కాలనీ వాసులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాగూర్ పర్యటిస్తూ, పలు వినాయక మండపాలను సందర్శించారు. గణనాథుడికి కొబ్బరికాయ కొట్టి మొక్కుబడి చెల్లించి గణనాథుని కరుణతో ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలు,సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాగూర్కి యూత్ సభ్యులు, పెద్దమనుషులు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్,పాల్గొన్నారు.

## కుక్కునూరు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ గా రాయి రవీంద్ర కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక



కుకునూరు సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా కుకునూర్ మండల వైఎస్ఆర్ పార్టీ మండల కన్వీనర్ ఎంపిక కోసం ,కుక్కునూరు మండల మరియు ల అధ్యక్షతన ముందుగా ప్రకటించిన విధంగా కుకునూరు లో గల చర్చ్ హాస్టల్ నందు ఆవరణలో సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది,ఇట్టి సమావేశములో ,మండలం లో గల అన్ని గ్రామాల నుంచి,నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరవటం జరిగింది.ఇట్టి సమావేశం లో పార్టీ పరిస్థితులని దృష్టిలో పెట్టుకొని, పార్టీని సమద్రావంతగా నడిపించిచే నాయకుడు రాయి రవీంద్ర కుమార్ ని కుక్కునూరు మండల వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యర్తలు, గ్రామ కవ్వినర్లు,ప్రజా ప్రతినిధులు అందరు కలిసి ఏకగ్రీవంగా ఆమోదించింది కుక్కునూరు మండల వైఎస్ఆర్ పార్టీ మండల కవ్వినరుగా ఏకగ్రీవంగా ఏన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ పార్టీ పూర్వ వైభవాన్ని మండలంలో తీసుకొస్తానని ఆయన అన్నారు, వైఎస్ఆర్సిపి పార్టీ ఎక్కడ కూడా పార్టీ యొక్క సిద్ధాంతాలు చెక్కుచెదరలేదని మండల వైఎస్ఆర్సిపి నాయకులు కుటుంబ సభ్యులు అందరూ కూడా జగన్ వైపే ఉన్నారని ఆయన అన్నారు, కుకునూరు మండలంలో 2024 ఎన్నికల్లో మెజార్టీ ఉందని ఓట్ బ్యాంకు ఎక్కడ చెక్కుచెదరకుండా పదిలంగా ఉందని ఆయన అన్నారు, రానున్న రోజుల్లో తెల్లం బాలరాజు ఆదేశాల మేరకు మండల నాయకులు సర్పంచులు ఉపసర్పంచ్లు జడ్పీటీసీలు అందరితో కలిసికట్టుగా పని చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్ జగన్ అభిమానులు గ్రామ పెద్దలు భారీ ఎత్తున పాల్గొన్నారు,

## మార్క్సిస్టు యోధుడు సీతారాం ఏచూరికి నివాళులు అర్పించిన సిపిఎం 2వ డివిజన్ శాఖ....



రామగుండం సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి 12. సెప్టెంబర్ .2024న. అనారోగ్యంతో మరణించారు. వారికి నివాళులర్పించడానికి ఈరోజు తేదీ ఆదివారం సిపిఎం పార్టీ రెండో డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ 2వ. డివిజన్ శాఖ కార్యదర్శి కామ్రేడ్ గీట్ల లక్ష్మారెడ్డి కామ్రేడ్ ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు పుష్పాలు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎన్ బిక్షపతి, డివిజన్ శాఖ కార్యదర్శి కామ్రేడ్ గీట్ల లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ, కామ్రేడ్ సీతారాం ఏచూరి దేశ రాజకీయాలలో తనదైన ముద్ర వేసారని, ఈ దేశంలో జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని జయప్రదం చేయడానికి, దేశంలో పెచ్చు మీరుతున్న మతోన్మాదాన్ని నిలువరించడంలో ఆయన కృషి ఎనలేనిది. నాటి విపి సింగ్ ప్రధానిగా ఉన్న యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్ ఏర్పాటులో మతోన్మాద బిజెపిని అధికారానికి దూరం ఉంచడంలోనూ, నేడు అధికారంలో ఉన్న బిజెపిని ఓడించడానికి ఇండియా కూటమిని ఏర్పాటు చేయడంలోనూ కీలక పాత్ర పోషించారు. వారి కృషి మూలంగానే ప్రతిపక్షాల మధ్య ఐక్యతను తీసుకురావడంలోనూ, తద్వారా బిజెపి బలహీనపర్చగలగడం సాధ్యమైంది. దేశంలో లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, సోషలిజం తో పాటు భారత రాజ్యాంగానికి బిజెపి నుంచి ఏర్పడిన ముప్పు నుంచి కాపాడే కృషిని అసంపూర్తిగా వదిలి వారు పోయారు. అసంపూర్తిగా వదిలిపోయిన వారి ఆశయాలను పార్టీ నాయకత్వం, పార్టీ సభ్యులు కొనసాగించి దేశాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, అలాగే పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసి విస్తరణకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అలా చేయడం ద్వారానే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కార్యదర్శి కామ్రేడ్ ఎం రామాచారి, నాయకులు ఎన్ బిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి, తోట రవీందర్, వి శ్రీనివాస్ రెడ్డి, అక్కపాక శంకర్, ఏం సాంబయ్య, కృష్ణారెడ్డి, శ్రీమతి గీత, మహిపాల్ రెడ్డి, భాస్కర్ వివేక్ లు పాల్గొన్నారు.

## బీఈడీ అధ్యాపకుల రేటిఫికేషన్ అనుమతులపై జిల్లాలో అనుమానాల వెల్లువ

### స్పష్టమైన శ్వేత పత్రం విడుదల చేయాలంటూ డిమాండ్




శ్రీకాకుళం జిల్లా సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : ఎచ్చెర్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ పరిధిలో బీఈడీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల రాటిఫికేషన్ అనుమతులపై రోజురోజుకు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. గత సంవత్సరం 62 సంవత్సరాలు వయసు దాటిన అధ్యాపకులను రాటిఫికేషన్ కు యూనివర్సిటీ అనుమతించలేదు , అలాగే మరికొందరిని 2023లో రాటిఫికేషన్ రోజు హాజరు కాలేదని.. అధ్యాపకులుగా పనిచేసేందుకు అనుమతులు మంజూరు చేయలేదు. అయితే 2024లో కొన్ని కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు 62 సంవత్సరాలు నిండిపోయినప్పటికీ యూనివర్సిటీ అధికారులు.. ఆ ఆధ్యాపకులను రాటిఫికేషన్ కు అనుమతించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని జిల్లావ్యాప్తంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటిలో కూడా బీఈడీ కళాశాలల్లో పనిచేసే అధ్యాపకులకు 62 సంవత్సరాలు మాత్రమే వయోపరిమితి ఉంది. మరి ఇలాంటి సందర్భాలలో శ్రీకాకుళం అంబేద్కర్ యూనివర్సిటీ పరిధిలో వస్తున్న ఆరోపణలు, అనుమానాలను నివృత్తి చేసేందుకు యూనివర్సిటీ అధికారులు స్పష్టమైన ప్రకటన ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంబేద్కర్ యూనివర్సిటీ అధికారులు తక్షణమే స్పందించి 62 సంవత్సరాలు దాటిన బీఈడీ కళాశాలల అధ్యాపకులను రాటిఫికేషన్ కు అనుమతిస్తారా? లేకపోతే అనుమతించరా? అనే స్పష్టమైన ప్రకటన చేయాలని వివిధ కళాశాలల ఆధ్యాపకులు డిమాండ్ చేస్తున్నారు.

## వినాయక మండపాలను సందర్శించి గణనాథునికి పూజలు

### వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని కమలానగర్, పోలీస్ కాలనీ, ఎన్నెపల్లి, ఓల్డ్ గంజ్, న్యూ గాంధీ గంజ్, శివరాంనగర్ కాలనీల లో చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా మున్సిపల్ పట్టణంలోని కమల్ నగర్, పోలీస్ కాలనీ,ఎన్నెపల్లి,ఓల్డ్ గాంధీ, న్యూ గంజ్ శివరాం నగర కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక నిమజ్జనాలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించరూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నధానం కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ ప్రసాద్ మున్సిపల్ చైర్మన్ మంజుల రమేశ్, పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి, నాయకులు సత్యం సేట్, కిషన్ నాయక్, రత్నారెడ్డి, చిగుళ్లపల్లి రమేష్, రామచంద్ర రెడ్డి, ముత్తార్ షరీఫ్, యువ నాయకులు వెంకట్ రెడ్డి, పరశురాం, శ్రీనివాస్, శివానంద్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు సభాపతితో కలిసి పూజలలో పాల్గొన్నారు.

## హసన్ పర్తి మీడియా పాయింట్ నూతన కమిటీ ఎన్నిక









హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : హసన్ పర్తి మీడియా పాయింట్ అధ్యక్షునిగా జక్కుల విజయ్ కుమార్. హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం మీడియా మీడియా పాయింట్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మీడియా పాయింట్ అధ్యక్షునిగా జక్కుల విజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాధ్యక్షుడిగా పోగుల రాజ్ కుమార్ ను, గౌరవ అధ్యక్షుడు గా ఎస్.డి అమ్మద్, ప్రధాన కార్యదర్శిగా సింగారపు బాబు, కోశాధికారిగా దాడి చిరంజీవి యాదవ్ ను,సలహాదారులుగా దండుగుడం రాజకుమార్, వేల్పుల ఓదెలు, సహాయ కార్యదర్శిగా రామంచ మధుకర్ ను, ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్ అధ్యక్షుడు జక్కుల విజయకుమార్ మాట్లాడుతూ మండలంలోని జర్నలిస్టుల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సందేల కిషోర్, దండుగుడుం రాజ్ కుమార్, వేల్పుల ఓదెలు,డి. చిరంజీవి, సింగారపు బాబు, ఆర్. మధుకర్, సందెల రాజు, బి రాజు, జె అభిషేక్, కే శ్రీకాంత్, వై కుమారస్వామి, ఆర్ దుర్గాప్రసాద్,చిర్ర సుమన్,రాజారపు బిక్షపతి, జి శ్రీనివాస్ దేవ్, పోగుల రాజ్ కుమార్ , జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

## గణేశా గణనాథ మా గ్రామ ప్రజలు అందరిని చల్లగా చూడు తండ్రి గణపతి మిత్రమండలి



హసన్ పర్తిసెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : వరంగల్ నగర పరిధిలోని 65వ డివిజన్ లోని ఎల్లాపూర్ లో బస్టాండ్ ప్రాంతంలో గల గణపతి మిత్ర మండలి ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రుల ఉత్సవం సందర్భంగా నిర్వాహకులు గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, గణనాథుని ప్రార్థించడం జరిగింది అదే విధంగా ఎన్నో సంవత్సరాలుగా ఈ విగ్రహ ప్రతిష్ట జరుగుతూ వస్తుంది కాని మొక్కిన వరలియ్యక పోవచ్చు కానీ ఈసారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా ద్వారా పేద ప్రజలకు భూమిలేని ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలకు మంచి రోజులు రావాలని ఆ వినాయకుని కోరుకుంటూ ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వ భూములు కాపాడే శక్తిని ఈ ప్రభుత్వానికి ఆ భగవంతుడు ఇవ్వాలని గణపతి మిత్రమండలి నిర్వాహకులు తెలియజేస్తున్నారు ఈ కార్యక్రమంలో కొండం రణధీర్ రెడ్డి, ఎలబాక నాగరాజు, పాడి మల్లారెడ్డి,టేకుర్తి తిరుపతి రెడ్డి, మెట్టు కొండల్ రెడ్డి,, సుదర్శన్ రెడ్డి,ఎలబాక మమత, పాడి దీపిక, టేకుర్తి తిరుమల, సాధన, తదితరులు పాల్గొన్నారు

## నార్వల బాలుర ఉన్నత పాఠశాలలో ఆ.. పూర్వ సమ్మేళనం





నార్పల సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో ఆదివారం రోజు 97ు98 సంవత్సరపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనానికి 200 మంది పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, వెంకటస్వామి, అబ్రహం, బేగం, పార్వతి, ప్రసాద్, నారాయణ, నాగలక్ష్మి, వెంకట నాయుడు, భయపరెడ్డి, జె సి నారాయణస్వామి, పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులు తమ వద్ద చదువుకున్న విద్యార్థులకు ఆశీర్వాదం అందించారు. ఈ సందర్భంగా గత స్మృతులను, జ్ఞాపకాలను పూర్వ విద్యార్థులు నెమరు వేసుకున్నారు. మళ్లీ ఇక్కడ కలవడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో లడ్డు షెక్షా వలి, డిపో రసూల్, మోహన్ బాబు, వాల్మీకి శ్రీధర్, భాస్కర్, నరేష్, చంద్రారెడ్డి, కుమార్ నాయుడు, సంజీవ రాయుడు, నాగేంద్ర, దస్తగిరి, మారుతి, లలిత, కిరణ్మయి, రాధా, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## వరద పీడిత గ్రామంగా అప్పలరాజు గూడెం సర్పంచ్ సెక్రటరీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ప్రారంభం



టీ నర్సాపురం సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలం అప్పలరాజు గూడెం గ్రామంలో సర్పంచ్ సెక్రెటరీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ప్రారంభించారు, ఇటీవల కురిసిన వరదలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వరద పీడిత గ్రామంగా ప్రకటించారు, గ్రామంలోని పారిశుద్ధ్య పనులకు లక్ష రూపాయలు చెక్కు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా అందజేశారు, సర్పంచ్ జల త్రిమూర్తులు, సెక్రెటరీ గోపు వంశీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి పారిశుద్ధ్య పనులు పైప్ లీకేజీలు డ్రైనేజీ క్లీనింగ్, గ్రామం అంతట బ్లీచింగ్ తో పంచాయతీ సిబ్బందితో గ్రామం మందట జల్లడం జరిగింది, వర్షాకాలం కారణంగా దోమల బెడద ఎక్కువగా ఉండటం వల్ల జ్వరాలు రాకుండా గ్రామం అంతటా కూడా పరిశుభ్రంగా ఉంచుతున్నామని ఆయన అన్నారు, నీరు నిలవ ఉన్నచోట తోడించి క్లీన్ చేస్తున్నామని ఆయన అన్నారు, డ్రైనేజీలు పూడికతీతలు క్లీన్ చేయడం జరుగుతుంది, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మా గ్రామాన్ని సెలెక్ట్ చేయడం చాలా సంతోషకరంగా ఉందని గ్రామస్తులు అంటున్నారు, గ్రామ అభివృద్ధికి పారిశుద్ధ్య పనులకు అప్పలరాజు గూడెం, పంచాయతీకి లక్ష రూపాయలు చెక్కు అందించడం జరిగిందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సురేంద్ర నాథ్ చౌదరి, 9 ఏళ శ్రీనివాస్, కాటేపల్లి సత్యనారాయణ, సర్పంచ్ జల్లా త్రిమూర్తులు, సెక్రెటరీ కోపు వంశీకృష్ణ, సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు,

## ఖని విఠల్ నగర్ లో అగ్ని ప్రమాదం జరిగిన నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...

-మద్దెల దినేష్...



రామగుండం **సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) :** గోదావరిఖని ప్రాంతంలోని విఠల్ నగర్ కు చెందిన నిరుపేద కుటుంబం రామగుండం నగర పాలక సంస్థలో పారిశుధ్య విభాగంలో ఆటో ట్రాలీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న కోడేపాక మహేందర్ 13వ. డివిజన్ లో కుటుంబంతో నివసిస్తున్న తరుణంలో, వారి ఇంట్లో దురదృష్టం కొద్ది అగ్ని ప్రమాదం జరిగి మంటలు చెలరేగి ఇంట్లో అస్థి నష్టం జరిగిందని, అలాగే మహిళ స్వశక్తి పొదుపు సంఘాల సభ్యుల డబ్బులు, ఇంట్లో దాచుకున్న డబ్బులు అగ్నికి ఆహుతి అయ్యాయని, బట్టలు పరుపులు, వంట సామాగ్రి కూడా పూర్తిగా కాలిపోవడం జరిగిందని అవేదన వ్యక్తం చేశారు.అనంతరం సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ అగ్ని ప్రమాదం మహేందర్ ఇల్లును చూసి కుటుంబ సభ్యులని పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించి, స్థానిక రామగుండం తహసీల్దార్ కుమార స్వామి దృష్టికి తీసుకెళ్లడంతో పంచనామా చేసి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని అన్నారు.అదే విధంగా రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీకాంత్ కి సమాచారం ఇవ్వగా తప్పకుండా మున్సిపల్ కార్పోరేషన్ నుండి మహేందర్ కుటుంబాన్ని తప్పకుండా ఆదుకుంటాం అని తెలిపారనీ అన్నారు.అదే విధంగా స్థానిక రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ కూడా వారికి అండగా నిలిచి, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కావున నష్టం జరిగిన కుటుంబాన్ని అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని, మానవతా దృక్పథంతో పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ రకాల స్వచ్ఛంద సంస్థలని, వ్యాపారులు, మేధావులు సహాయ సహకారాలు అందించాలని కోరామన్నారు. వారి కుటుంబాన్ని సందర్శించిన వారిలో ఏఐయుటిసి నాయకులు ఏం.ఏ. గౌస్, కాసరపు రాకేష్, మున్సిపల్ సూపర్వైజర్ సారయ్య, సిబ్బంది రొడ్డ రాజేందర్ తో పాటు మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్స్ డే సందర్భంగా ప్రాజెక్ట్ రోదసి ని ఆవిష్కరించిన స్పార్క్ ఫౌండేషన్




ఏలేశ్వరం, **సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) :** కాకినాడ జిల్లా ఏలేశ్వరం స్పార్క్ ఫౌండేషన్ యర్రవరంలో స్పార్క్ ఆర్బిట్ కార్యాలయం వద్ద ఇంజనీర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు . ఈసమావేశంలో ముందుగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య ,విక్రమ్ సారాభాయి పటాలకు పూలమల్లేశారు. అనంతరం చైర్మన్ సాయి సందీప్ మాట్లాడుతూ స్పార్క్ (సైంటిఫిక్ ప్రోగ్రాం ఫర్ అకాడమిక్ అండ్ రీసెర్చ్ క్యూబ్)ఫౌండేషన్ అంతరిక్ష విద్య భాగ్యస్వాములుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి మొట్టమొదటి శాస్త్రీయ సాంకేతిక అంతరిక్ష సంస్థగా విద్య కోసం కృషి చేస్తున్న ఏకైక సంస్థగా స్పార్క్ ఫౌండేషన్ పనిచేస్తుందన్నారు. శాస్త్రీయయుగం యొక్క కొత్త శకాన్ని మరోసారి ఆవిష్కరించి రాష్ట్రం లో మొట్టమొదటి సైంటిఫిక్ ఇంక్యుబేటర్ మిషన్‌లను ఏర్పాటు చేసిందని తెలిపారు. సైన్స్ సంస్కృతిని మెరుగుపరచడంతోపాటు యువకులలో శాస్త్రీయ భావజాలాన్ని సుసంపన్నం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది, శాస్త్రీయ యుగానికి మంత్రం ఏమిటంటే, ఏఐఎం - ఫ్యాబ్రికేట్ - క్స్‌ప్లోర్ ,(లక్ష్యం - కల్పించడం - అన్వేషించడం)స్పార్క్ ఫౌండేషన్ నుండి వచ్చిన సైంటిఫిక్ టెంపర్ని ఆధారంగా, మన రాష్ట్రంలోనే మొట్టమొదటి అతిపెద్ద అద్భుతమైన మిషన్‌లను అభివృద్ధి చేయబోతున్నామన్నారు. కోర్ ఇంజనీరింగ్ హబ్‌ను ఏర్పాటు చేయడం, సైన్స్ టెక్నాలజీ కోసం అధునాతన శిక్షణ, స్పార్క్ సైబర్‌సైన్స్ ఎథికల్ హ్యాకింగ్ శిక్షణ, ప్రయోగాత్మక - బయో సైన్సెస్‌పై పరిశోధన సౌకర్యం, శాటిలైట్ ఫాబ్రికేషన్ హబ్ను స్పార్క్ ఫౌండేషన్ వివిధ కళాశాలలో మరియు పాఠశాలలో ఎం ఓ యూ తీసుకొని నిర్వహించబోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు స్పార్క్ ఫౌండేషన్ స్వదేశీ విద్యార్థుల తో కలిసి రాకెట్‌ల తయారీ, ఆల్‌రౌండ్ సైంటిఫిక్ హబ్‌గా మారనుందని.దీనిలో భాగంగా మేము ప్రపంచవ్యాప్తంగా ఉన్న అండర్ గ్రాడ్యుయేట్ అధ్యాపకులందరికీ రియల్ టైమ్ ఎక్స్‌పీరియన్స్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను అందించబోతున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ రోదసి మిషన్ ను చైర్మన్ సాయి సందీప్ మరియు అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీ మోక్షిత ప్రారంభించారు. స్పార్క్ ప్రాజెక్ట్ రోదసి డైరెక్టర్ గా ప్రదీప్ ను నియమించారు ప్రదీప్ మాట్లాడుతూ ఈ మిషన్ గ్రామీణ ఆవిష్కరణల కోసం శాస్త్రీయ మరియు ఇంజనీరింగ్ సుసంపన్నతను సృష్టించడానికి ఉపయోగపడుతుందని ఈ టెక్నికల్ నాలెడ్జ్ ను అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు,మరిన్ని వివరాల కోసం స్పార్క్ ఆర్బిట్ ఆఫీసును సంప్రదించమని స్పార్క్ కోఆర్డినేటర్ రవికిరణ్,ఆదిత్య తెలియజేసారు ఈ కార్యక్రమంలో రోజి, సాహుల్, నవనీత్ పాల్గొన్నారు.

## యర్రవరంలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

గౌతమి నేత్రాలయం వారు శ్రీ చరణ్ ప్రాథమిక కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో



ఏలేశ్వరం**సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) :** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం కొత్త యర్రవరం గ్రామంలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో రాజమండ్రి గౌతమి నేత్రాలయం వారి శ్రీ చరణ్ ప్రాథమిక కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత



వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.మాజీ జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు,జిల్లా జనసేన కార్యదర్శి పెంటకోట మోహన్,స్థానిక కూటమి నాయకులు బస్వా మహాలక్ష్మి ప్రసాద్,గంగిరెడ్ల మణికంఠ,వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావులతో కలిసి డాక్టర్ భాగ్యలక్ష్మి ఈ శిబిరాన్ని ప్రారంభించారు.డాక్టర్లు ఉచితంగా వైద్య పరీక్షలు,కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు.ఈ సందర్భంగా పెంటకోట మోహన్ మాట్లాడుతూ వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవలను కొనియాడారు.మండలంలో ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని,తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు.మైరాల నాగేశ్వరరావు,ఏనుగుపల్లి కుమారి మాట్లాడుతూ బ్లడ్ ఎవరికి ఏ సమయంలో అవసరం వచ్చినా ఏర్పాటు చేయడానికి తాము సిద్ధంగా ఉంటామని అన్నారు.తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి వివేకానంద సేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆకుల నాని,బీశెట్టి ప్రసాద్, వివేకానంద సేవాసమితి కార్యదర్శి కడలి సత్యనారాయణ,సభ్యులు సారా శ్రీను,వైద్యులు జయరావు, ఉమ, మణికుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో ఈ-క్రాప్ నమోదు గడువు పెంపు



రేపల్లె **సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) :** ఖరీఫ్ సీజన్ పంటలకు ఈ-క్రాప్ నమోదు గడువును ప్రభుత్వం పొడిగించిందని ఏ డి ఎ విజయ్ తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తొలుత ఈనెల 15 వరకు గడువు విధించగా, తాజాగా ఈనెల 30 వరకు పెంచింది. ఈ-క్రాప్ నమోదు చేస్తేనే పంటల బీమా అమలవుతుందని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. , వాతావరణ ఆధారిత పంటల బీమాను ప్రభుత్వం అమలు చేస్తోంది. ఖరీఫ్ కాలానికి ఎంపిక చేసిన పంటలకు ఉచితంగా బీమా కల్పిస్తుండగా, రబీకి రైతులు బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

# రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు....

-డ్రోన్ కెమెరా, సిసి కెమెరాలు నిఘా నిఘాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర....

-పెద్దపల్లి, సుల్తానాబాద్ మంథని, గోదావరిఖని లో నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్.....





రామగుండం **సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) :** గణేశ్ నవరాత్రులు ముగించుకొని రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం పెద్దపల్లి పట్టణం మినీ ట్యాంక్ బండ్, సుల్తానాబాద్ పట్టణ కేంద్రం లోని చెరువు, మంథని పట్టణం లోని గోదావరి వద్ద, గోదావరిఖని గోదావరి బ్రిడ్జ్ వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాలను, నిమజ్జన శోభయాత్ర జరిగే రూట్ ను పోలీస్ కమీషనర్, పెద్దపల్లి డీసీపీ చేతన, ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు,మంచినీటి వసతి ఏర్పాటు చేశామని , నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగిందనీ అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. నిమజ్జన శోభాయాత్ర రూట్, ట్రాఫిక్ డైవర్షన్లకు కి సంబందించిన రూట్ మ్యాప్ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొదటిసారిగా నిమజ్జన శోభాయాత్ర కు సంబంధించి డ్రోన్ కెమెరాతో పర్యవేక్షించడం జరుగుతుందని, ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఏర్పడిన లేదా శోభాయాత్రలో వాహనాల మూమెంట్ ను పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. గణేష్ ఉత్సవ కమిటీలు త్వరిత గతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే ,తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు, మహిళలు శోభ యాత్ర లో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల, లారీల పై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని ,కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని, పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. నిమజ్జనం సమయంలో, క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసే సమయంలో యువత, చిన్నారులు ,మహిళలు అప్రమత్తంగా ఉండాలని సహాయకులు అందుబాటులో ఉండాలని అన్నారు .నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందనీ అన్నారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ, పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, మంథని సీఐ రాజు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరం కర్ణ




హసన్ పర్తి మండలం**సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) :** హసన్ పర్తి మండల పరిధిలోని 66వ డివిజన్ లోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం సెప్టెంబర్ 16 2024 కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఓజోన్ పొర పరిరక్షణ ఆవశ్యకతపై కరపత్రంలను విడుదల చేయడం జరిగినది ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమస్త జీవరాశుల మనుగడకు అనుకూలమైన వాతావరణమును భూగోళానికి ప్రకృతి ప్రసాదించిన వరం అటువంటి వాతావరణాన్ని మానవుని ఆధునిక ఇప్పుడు భోగ విలాసాల కోసం జీవితాల కోసం కలుషితం చేస్తున్నారు తద్వారా వాతావరణంలో క్లోరోఫ్లోరో కార్బన్లు పెరిగి వాతావరణానికి గొడుగు లాగా రక్షణ కల్పిస్తూ మనందరి మనుగడకు మూలాధారమైన ఓజోన్ పోరాకు రంధ్రం పడి సూర్య రష్మి నుండి వచ్చే అల్ట్రా వైలెట్ కిరణాలు వాతావరణంలో కలిసి భూమిపై నివసించే జీవరాశుల యొక్క మనుగడకు ప్రమాదం వాటిల్లుతున్నదని తెలిపినారు వాతావరణం కాలుష్యానికి దారి తీసే రిఫ్రిజిరేటర్లు,ఎయిర్ కండిషన్లో, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు, క్లోరోఫ్లోరో కార్బన్లు విడుదల చేసి ఓజోన్ పొరను నాశనం చేస్తున్నాయి మనదేశంలో విచ్చలవిడిగా వాడుతున్న ప్లాస్టిక్ పదార్థాల వల్ల 10 లక్షల మరణాలు ప్రతి సంవత్సరం సంభవిస్తున్నాయని 55 లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను తగలబెట్టడం 35 లక్షల టన్నుల ప్లాస్టిక్ సీసాలు కవర్లను భూమి నీటిలో వేయడం ద్వారా వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరగడానికి దోహదం చేస్తున్నాయి మొట్టమొదటిసారిగా 1985 సంవత్సరంలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఓజోన్ పొరకు రంధ్రాన్ని కనిపెట్టారని ఈ ఓజోన్ పొర రంధ్రం ఏర్పడితే సమస్త జీవరాసులకు ప్రమాదమని ఐక్యరాజ్యసమితి 1994వ సంవత్సరము జనరల్ అసెంబ్లీలో తీర్మానం చేయడం ద్వారా 1995 సెప్టెంబర్ 16 నుండి అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం జరుపుకుంటున్నామని 1987 సెప్టెంబర్ 16న మాంట్రియల్ లో జరిగిన సమావేశంలో ఓజోన్ పొర పరిరక్షణకు ప్రపంచ దేశాలన్నీ సంతకాలు చేయడం ద్వారా ఓజోన్ పొర ప్రాముఖ్యతను గుర్తించడం జరిగినదని తెలిపినారు సెప్టెంబర్ 16 2024 థీమ్ అడ్వాన్స్ క్లైమేట్ యాక్షన్ ఈ ప్రపంచ ఓజోన్ దినోత్సవం నాడు పర్యావరణ అనుకూల ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం అనే అంశము ఐక్యరాజ్యసమితి నిర్ణయించడం జరిగినదని తెలిపినారు కావున మనందరం కూడా ఓజోన్ పొర పరిరక్షణకు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్లాస్టిక్ పదార్థాలను నిత్యజీవితంలో వినియోగించకూడదని విరివిగా చెట్లను నాటి పరిరక్షించాలని విద్యార్థులను కోరినారు అదేవిధంగా మన పాఠశాల ఎన్జిసి యూనిట్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణకు వన మహోత్సవ కార్యక్రమం ద్వారా ప్రతి సంవత్సరం ఉచితంగా మొక్కలు పంపిణీ చేసి వాటిని సంరక్షించడం మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేయడం



కాలుష్య రహిత దీపావళి హోలీ పండుగలు జల సంరక్షణ ప్లాస్టిక్ ను నిషేధించడం పై అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మన కార్యక్రమాలను గుర్తించి ఆరు పర్యావరణ మిత్ర జాతీయ అవార్డులు మాజి రాష్ట్రపతి డా. అబ్దుల్ కలాం, మరియు ఇతర పెద్దలచే పొందడం జరిగినదని ఇకముందు కూడా పాఠశాల ఎన్జిసి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు ఓజోన్ పొర పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపినారు తదనంతరం విద్యార్థులచే ఓజోన్ పొర పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది విద్యార్థులకు తల్లిదండ్రులకు కరపత్రములు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు,ఏ వెంకట్, పి వెంకటేశ్వర్లు, ఈ ప్రవీణ్, వి అచ్యుత్ రెడ్డి,రాధా కుమారి, సబిహా,అరుణ,సుచిత్ర, సంధ్య, తదితరులు పాల్గొన్నారు

## నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కోట్ పల్లి మండల కేంద్రంలో శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కమిటీ సభ్యులు.....



కోట్ పల్లి **సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) :** కోట్ పల్లి మండల కేంద్రంలోని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ నల్లపోచమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాల శుభ సందర్భంగా కోటపల్లి విఘ్నేశ్వరుని ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి అన్నం పరబ్రహ్మం బోలో విగ్నేశ్వరుని మహారాజ్ కి జై అంటూ గ్రామ ప్రజలంతా విగ్నేశ్వరుని నిమజ్జనంలో పాల్గొంటూ గ్రామస్తులంతా అంగరంగ వైభవంగా ఆటలాడుతూ పాడుతూ జై బోలో గణేష్ మహరాజ్కీ అంటూ కేరింతలు కేకలు వేస్తూ గ్రామమంతా సుఖసంతోషాలతో విగ్నేశ్వర దగ్గర నిలిచి నిమగ్నమయ్యారు ప్రజలను చూస్తూ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.......

## జూలపల్లిలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న రఘువీర్ సింగ్

-పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్



జూలపల్లి,**సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) :** జూలపల్లి మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ గణపతి ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు. తదనంతరం రఘువీర్ సింగ్ ఇతర నాయకులు, కమిటీ సభ్యులతో కలిసి అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంజర్ల వెంకటయ్య, గడ్డం నర్సింహారెడ్డి, మల్లెత్తుల కనుకయ్య, కోడూరి మహేష్, మేరుగు రమేష్, సాంబారి ఆంజనేయులు, పోచమల్లు, దీకొండ ఆంజనేయులు, వెంగళ లింగయ్య, వెంగల అనంతం, కొండ లక్ష్మీనారాయణ, తుమ్మ సతీష్, డాక్టర్ సత్యం,బొంగోని కనుకయ్య, అమరగాని పురుషోత్తం, బొంగోని రమేష్, అమరగాని మహేష్, అమరగాని సాయికిరణ్, బొంగోని వినయ్, కొండ సృజన్, ప్రశాంత్ నగర్ అభివృద్ధి కమిటీ మరియు ఏకదంత యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్. హన్మకొండ చెరువుల పరిరక్షణ కోసం వాడ్రా ను ఏర్పాటు చేయాలని,






హసన్ పర్తి మండలం **సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) :** భద్రకాళి, వడ్డేపల్లి చెరువులలో కట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ హన్మకొండలోని అదాలత్ సెంటర్ అమరుల స్థూపం వద్ద విసికె పార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పౌర సమాజ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.జిలుకర శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రొ.ఎర్రగట్టు స్వామి మాట్లాడుతూ వరంగల్ చెరువుల రక్షణ కోసం హైడ్రా తరహాలో వాడ్రా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కోంద్ర నర్సింగరావు మాట్లాడుతూ భద్రకాళి చెరువులో కట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. డా.శేషు మాట్లాడుతూ వరంగల్ జిల్లాను అక్రమ కబ్జాదారుల నుండి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కబ్జాలకు సహకరించిన అధికారులను అరెస్టు చేయాలని సాయిని నరేందర్ డిమాండ్ చేశారు. భద్రకాళి, వడ్డేపల్లి, అగర్తల చెరువులను పునర్జీవింప చేయాలని డా.చింతం ప్రవీణ్ డిమాండ్ చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా.జిలుకర శ్రీనివాస్ మాట్లాడే భద్రకాళి చెరువు శిఖం భూములు, బఫర్ జోన్ భూములలో కట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది అని గుర్తు చేశారు. కార్పొరేషన్ అధికారులు భద్రకాళి కబ్జాదారుల కోసం పని చేస్తున్నారని ఆరోపించారు. వాడ్రాను ఏర్పాటు చేసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు, నాలాలు, పార్కులను, ప్రభుత్వ స్థలాలను కాపాడాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొ. ఎర్రగట్టు స్వామి, డా.తిరునహరి శేషు, కోంద్ర నర్సింగరావు, డా.వెంగళ్ రెడ్డి, సాయిని నరేందర్, డా.చింతం ప్రవీణ్, తాడిశెట్టి క్రాంతి కుమార్, గాజాల గోవర్ధన్, మల్యాల కృష్ణ, చుంచు రాజేందర్, మాద్గుల నర్సయ్య, సాధు కుమార స్వామి, బి. కృష్ణస్వామి, సింగారపు రవిప్రసాద్, పరశరాములు, ఎబినైజర్, వస్కుల రవీందర్, గుగులోతు సాగర్, చుంచు రాజేందర్, రామచందర్ అంకేశ్వరం, కన్నాల రవి, తదితరులు పాల్గొన్నారు.

## నాస్తిక అధ్యయన తరగతులకు బయలుదేరిన నాయకులు



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : శాస్త్రీయ అధ్యయనం భావవాదం భావజాలంపై నేడు హైదరాబాదులోని హిమాయత్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో ఒకరోజు నాస్తిక అధ్యయన తరగతులు నిర్వహిస్తున్నట్లు నాస్తిక సమాజం వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జగదీష్ భాస్కర్ తెలిపారు. ఆదివారం వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రం నుండి అధ్యయన తరగతులకు వామపక్ష పార్టీల నాయకులతో కలిసి హైదరాబాదుకు బయలుదేరారు. ఈ సందర్భంగా జగదీష్ భాస్కర్లు మాట్లాడుతూ ఈ ఒకరోజు అధ్యయన తరగతుల్లో ప్రముఖులు నాస్తిక వాదం మూఢనమ్మకాలు భౌతిక భావవాదాలపై ప్రసంగిస్తారని తెలిపారు. హైదరాబాద్ కు తరలిన వారిలో వామపక్ష పార్టీల నాయకులు కె. విజయ రాములు భక్తరాజు భక్తి లక్ష్మీనారాయణ రవీందర్ మోష కుతుబ్ రఘు తో పాటు మహిళలు ఉన్నారు.

## అంగన్వాడి సూపర్వైజర్ మయూరి ఆధ్వర్యంలో సిమంతం కార్యక్రమం



వేలేరుపాడు సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం తటుకురుగొమ్ము గ్రామ పంచాయితీలోని జగన్నాధపురం అంగన్వాడి కార్యాలయంలో సూపర్ వైజర్ మయూరి ఆధ్వర్యంలో మహిళలకు సిమంతల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల జనసేన నాయకులు హాజరయ్యారు.మండల జనసేన ప్రధాన కార్యదర్శి మెచినేని సంజయ్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలతో అంగన్వాడి సిబ్బంది అందరు కలిసి గర్భవతులకు సీమంతల కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు.గర్భవతులు తీసుకునే ఆహారంపై శ్రద్ధ చూపాలని తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్నది అని దీన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోలవాలి అని అన్నారు.అదేవిధంగా సూపర్ వైజర్ మయూరి మాట్లాడుతూ పౌష్టికాహార మాసోత్సవలు కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 1 తేది నుండి 30 తేది వరకు మండలం మొత్తం అంగన్వాడి కేంద్రలలో నిర్వహిస్తామని గర్భవతులు కొరకు స్టాల్ ఏర్పాటు చేస్తున్నామని ,పోషకాహారం తోనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలని అన్నారు.జగన్నాధపురం ఐసీడీఎస్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.వేలేరుపాడు జనసేన నాయకులు సీమంతులకు చీరలు,గాజులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.అనంతరం అంగన్వాడి కేంద్రం పరిధిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దేవిరెడ్డీ సుధాకర్, బంధం వీరాస్వామి,రామకృష్ణ,అంగన్వాడి టీచర్లు నాగమణి, రమాదేవి, సరోజినీ, జయ,లక్ష్మి, కృష్ణవేణి, వెంకటలక్ష్మి, యస్ లక్ష్మి, కిషోరా బాలికలు,తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా మున్సిపల్ పరిధిలో వినాయక మండపాలలోని గణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ జిల్లాసెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : వికారాబాద్ పట్టణ మున్సిపల్ పరిధిలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వినాయక చవితిని పురస్కరించుకొని వికారాబాద్ పట్టణంలోని వివిధ వినాయక మండపాలలో కొలువైన గణనాధులను తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్పీకర్ తో పాటు



వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ , కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, మాజీ పిహెచ్ఎ చైర్మన్ కిషన్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముక్తహర్ షరీఫ్, ఇతర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులతో కలిసి స్పీకర్ గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 67 వేల రూపాయలు పలికిన గణేశుని లడ్డు



నందలూరు,సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) :మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య విగ్రహం వద్ద వినాయక స్వామి లడ్డు వేలం పాటను కార్యనిర్వాహకులు నిర్వహించగా గొల్లపల్లి గ్రామానికి చెందిన మాసపల్లి హరి ప్రసాద్ 67 వేల రూపాయలు పాడి లడ్డూ దక్కించుకున్నారు. అనంతరం స్వామివారి నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, గ్రామస్తులు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసం పై విద్యార్థినిల కు అవగాహన కార్యక్రమం ఈనెల 17 న ప్రారంభం



నందలూరు, సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : కడప లో స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన శ్రీమతి కోటిరెడ్డి రామసుబ్బమ్మ ప్రభుత్వ మహిళా కళాశాలలోని విద్యార్థినుల కు వ్యక్తిత్వ వికాసము, కెరీర్ గైడెన్స్, ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్, జాతీయ సమైక్యతల గురించి ఈనెల 17వ తేదీన అవగాహన కార్యక్రమం ను రాజంపేట స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్, ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్ ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం బాషా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ న్యూఢిల్లీ లోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులలో 21 రోజుల పాటు దీక్షరాంభ కార్యక్రమాలు జరుగనున్నాయి. అందులో భాగంగా తనకు ఉపన్యాసం ద్వారా అవగాహన కల్పించడానికి ఆహ్వానం అందిందని అన్నారు.

## విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు.



పొన్నూరు సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆదివారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్డే వేడుకలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు యూనివర్సిటీ విధివిధానాలు, కల్చర్ గురించి పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. తమ యూనివర్సిటీలో విద్యార్థులు స్వేచ్ఛగా విద్య నభ్యసించ వచ్చునన్నారు. ఇక్కడ అధ్యాపకులు దగ్గర నుంచి వైస్ చాన్సలర్ వరకు అందరూ అందుబాటులో ఉంటారని, మీకేమైనా ఇబ్బందులు తలెత్తితే మమ్మల్ని నేరుగా సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. విద్యార్థులు కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునే దిశగా సాగాలని, వైఫల్యాలను సైతం విజయానికి సోపానంగా మార్చుకోవాలని సూచించారు. సాహసాలు చేయడానికి ఎప్పుడూ వెనుకాడకూడదు. అప్పుడే గొప్ప విజయాలు సిద్ధిస్తాయన్నారు. విజయం అంటే కేవలం వ్యక్తిగతమే కాదు. సమాజంలోని పక్కవారిని ఉద్ధరించడమే నిజమైన విజయమన్నారు. జిజ్ఞాస, సమర్థ సమయ పాలన, బుద్ధి స్థిరత్వం, వేగంగా సంగ్రహించుకోగలగడం... ఇలా ఎన్నో అంశాలు మీ విజయాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. విద్యార్థులు వారి ఆలోచనలు, జ్ఞానాన్ని సహచర విద్యార్థులతో పంచుకుంటే అంతకుమించిన గొప్ప అధ్యయనం మరోటి ఉండదని పేర్కొన్నారు. విద్యార్థులు పెద్ద పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని అందుకునేందుకు పరుగిడాలని పిలుపునిచ్చారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆటపాటలు, సంగీత వాయిద్యాలతో వర్సిటీ ప్రాంగణమంతా హోరెత్తిపోయింది. ఫ్రెషర్స్ డే వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై యాజమాన్య ప్రలోభాలకు లోనుకాకుండా పూర్తి బాధ్యతతో కార్మిక సమస్యలు పరిష్కరించాలి.....

మెండే శ్రీనివాస్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రచార కార్యదర్శి...




రామగుండం సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : ఆదివారం గోదావరిఖనిలోని యూనియన్ ఆఫీసులో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ. గుర్తింపు పత్రం తీసుకున్న గుర్తింపు ప్రాథమిక సంఘాలు కార్మిక సమస్యలపై యాజమాన్య ప్రలోభాలకు లోనుకాకుండా పూర్తి బాధ్యతతో కార్మిక సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల ప్రధాన ప్రతిపక్షంగా కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు కార్మికుల ముందు ఉంచుతామని తెలిపారు. ఇటీవల వచ్చిన వర్షాల వలన నష్టపోయిన కుటుంబాలకు సహాయం చేయడానికి ఒక్కరోజు బేసిక్ ను కార్మికుల వేతనాలలో నుండి రికవరీ చేయడం గురించి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటియుసి ఇఎన్టియుసి లకు యాజమాన్యం రాసిన లేఖపై మౌనం వీడి తమ వైఖరి స్పష్టం చేయాలని, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా తెలియజేస్తున్నామని, యాజమాన్యం లేఖ రాసినప్పటికీ అభిప్రాయం బహిరంగంగా తెలుపకపోవడం వల్ల కార్మికుల అయోమయానికి గురై, తమ అనుమతి లేకుండా ఎలా రికవరీ చేస్తారని తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. కార్మికుల అనుమతి లేకుండా యాజమాన్యం ఈ విధంగా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సరైనది కాదని కార్మికులు ఎంతో కాలం నుండి కోరుకుంటున్న సొంత ఇంటి కల, అలవెన్సుపై ఐటి మాఫీ వంటి అంశాలతో పాటు గత సంవత్సరం వచ్చిన వాస్తవ లాభాలు ప్రకటించి కార్మికులకు 35% వాటా చెల్లించాలని, పై సమస్యలు అమలు చేసి వారి మన్ననలు పొంది వారి అనుమతితో రికవరీ చేయాలని తెలియజేస్తున్నామనీ, ఏ ప్రభుత్వం ఏ గుర్తింపు సంఘాలు ఉన్న కార్మికులు సమస్యలు పరిష్కరించడం లేదని సింగరేణి కార్మికులను ఒక ఆదాయం అనరుగా చూస్తున్నారే తప్ప, చివరకు కార్మికులు చనిపోతే సైతం ప్రభుత్వం నుండి ఎలాంటి సాయం ప్రకటించకున్నా గతంలో ఎన్నోసార్లు ప్రభుత్వాలకు సాయం చేసినా కూడా కార్మికుల పెండింగ్ సమస్యలను అటు యాజమాన్యం కానీ, చివరకు ప్రభుత్వం కూడా పరిష్కరించడం లేదని కార్మికులు పూర్తి వ్యతిరేకతతో ఉన్నందున వెంటనే ఈ సమస్యల సైతం పరిష్కరించి, కార్మికుల అనుమతితో వారికి తీసుకునే అంశాన్ని పరిశీలించి యాజమాన్యం తన నిర్ణయాన్ని సమావేశాల ద్వారా కార్మికులకు తెలియజేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా తెలియజేస్తున్నామనీ ఆని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరెపల్లి రాజమౌళి, ఎస్కే గౌస్, నంది నారాయణ, దాసరి సురేష్, ఏ శంకరన్న, గోళం సాయి కృష్ణ, వంగల శివరాం రెడ్డి, ఈద వెంకటేశ్వర్లు, జంగాపల్లి మల్లేష్, ఈదుల సాగర్, జనార్ధన్, శివరామకృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట అమరుల ఆశయాలతో ముందుకు సాగుదాం...

–పెద్దపల్లిజిల్లా కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా వారోత్సవాలు...

–సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం...



రామగుండం సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. స్థానిక బస్టాండ్ కూడలి వద్ద అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ జండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ. తెలంగాణలో రజాకర్ల ఆగడాలు అణచివేసి పేద ప్రజలను రక్షించడానికి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ రైతంగ పోరాటాలు నిర్వహించి ,భూమి, బుక్తి పేద ప్రజల విముక్తి కోసం అసువులు బాసిన అమరవీరుల ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. దున్నే వానికి భూమి కావాలని భూస్వాముల పెత్తందారుల ఆగడాల నుంచి ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ సాయుధ గేరిలాలు రక్షణగా నిలిచారని, కమ్యూనిస్టు చరిత్ర తెలంగాణ సాయుధ పోరాటమే అని అన్నారు .వారి ఆశయ సాధన కోసం మరింత పట్టుదలతోప్రజావ్యతిరేఖ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్. ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి తిరుపతి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆరేపల్లి మానస్ కుమార్. సిపిఐ ఏఐటియూసి ఏఐవైఎఫ్ ప్రజాసంఘాల నాయకులు. చంద్రగిరి ఉదయ్ కుమార్. పోశం లక్ష్మణ్ నరేష్. బాపు శంకర్ ఎల్లయ్య అంజి మనోజ్ లింగయ్య పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా పరిధిలోని ఆదివారం సాయంత్రం టే లి కాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖల అధికారులకు సూచించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించేదుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇండిపెండెన్స్ డే ఏర్పాట్లు ఎలా చేశామో అదే తరహా లో జిల్లాలో ప్రజా పాలన వేడుకలు నిర్వహనకు వేదిక, సిట్టింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ముఖ్య అతిధుల ఆగమనం, పోలీస్ గౌరవ వందనం స్వీకరించడం, తెలంగాణ జాతీయ సాంగ్ ప్లే చేయడం, జిల్లా అభివృద్ధి పై స్పీచ్ ఏర్పాటు, త్రాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. మండల, గ్రామ పంచాయతీ పరిది లో ఉండే అధికారులు ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లు చేయాలనీ, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ టేలి కాన్ఫరెన్స్ లో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, మండల స్పెషల్ అధికారులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోహిత్ శర్మతో ఎన్టీఆర్ 'దేవర' ప్రమోషన్స్..?



నందమూరి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తోన్నతరుణం రానే వచ్చేసింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమా మరికొద్దిరోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న 'దేవర' సినిమాలోని మొదటి పార్ట్‌ను సెప్టెంబర్ 27న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.ఇటీవలే ఈ సినిమాకు సంబంధించినట్రైలర్ విడుదలైంది. అన్ని వర్గాల ప్రేక్షకులను ట్రైలర్ ఆకట్టుకునేలా ఉంది. ముఖ్యంగా ఎన్టీఆర్ గెటప్ అదిరిపోయిందని అభిమానులు చెబుతున్నారు. విలన్‌గా బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీ ఖాన్ నటించారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ తెలుగు ఇండస్ట్రీకి పరిచియమవుతున్నారు. ఇప్పటికే విడుదలైన మూడు పాటలకు మంచి రెస్పాన్స్ లభించింది. ముఖ్యంగా "ఎందుకు పుట్టిందో" సాంగ్ ఎన్టీఆర్ కెరీర్‌లోనే ది బెస్ట్ సాంగ్‌గా నిలిచింది. 'ఆచార్య' వంటి ఫ్లాప్ తర్వాత కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న సినిమా కావడంతో 'దేవర'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాతో ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారు. దీనిలో భాగంగానే సినిమా ప్రమోషన్స్‌ను హిందీ నుంచే మొదలుపెట్టారు. అక్కడ వరుస ఇంటర్వ్యూలో ఇస్తూ ఫుల్ బిజీగా కనిపిస్తున్నారు. తాజాగా బాలీవుడ్ టాప్ షోలో సైతం ఎన్టీఆర్ దర్శనం ఇచ్చారు. బాలీవుడ్‌లో కపిల్ శర్మ షోకు మంచి క్రేజ్ ఉంది. ఈ షోలో పాల్గొంటే సినిమాకు ఫుల్ పబ్లిసిటీ లభించినట్టే. అందుకే ఎన్టీఆర్ సైతం తన సినిమా ప్రమోషన్స్‌కు కపిల్ షోను ఎంచుకున్నారు. ఎన్టీఆర్ తో పాటు 'దేవర' సినిమా హీరోయిన్ జాన్వీ కపూర్ కూడా వచ్చింది. సైఫ్ అలీఖాన్ కూడా అతిథిగా వచ్చి జోకులు పేల్చారు. ఈ షోకి ఎన్టీఆర్‌తో పాటు నటి అలియా భట్ కూడా గెస్ట్‌గా రావడం జరిగింది. వీరిద్దరు ఆర్ఆర్ఆర్ సినిమాలో కలిసి నటించారు. అలియా భట్ తన కొత్త సినిమా ప్రమోషన్స్ కూడా ఇక్కడే నుంచే మొదలుపెట్టారు. ఈ షోలో భారత క్రికెట్ జట్టు సభ్యులు కూడా అతిథి పాత్రల్లో పాల్గొన్నారు. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, మరికొందరు ఆటగాళ్లు షోకు వచ్చి సరదాగా గడిపారు. 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో' ప్రోమో ఇప్పుడు విడుదలైంది. యంగ్ ఎన్టీఆర్, సైఫ్, జాన్వవి, అలియా, రోహిత్ శర్మ, కరణ్ జోహార్, సూర్య కుమార్ యాదవ్ మరియు పలువురు ప్రోమోలో కనిపించారు. 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో' రెండో సీజన్ సెప్టెంబర్ 21 నుంచి ప్రారంభం కానుంది.

## జార?ండ్‌కు అతిపెద్ద శత్రువులు జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీ : మోదీ



జార?ండ్ ముక్తి మోర్చా ఆర్జేడీ, కాంగ్రెస్ జార?ండ్‌కు అతిపెద్ద శత్రువులని పాలక జేఎంఎం సర్కార్‌పై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. జార?ండ్ ఏర్పాటుకు ఆర్జేడీ ఇప్పటికీ ప్రతీకారం తీర్చు కుంటున్నదని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ దీర్ఘకాలంగా జార?ండ్‌పై విద్వేషం విరజిమ్ముతోందని అన్నారు. గిరిజనుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జేఎంఎం గిరిజనులకు ద్రోహం చేసిందని మండిపడ్డారు. అటవీ భూములను ఆక్రమించుకున్న వారితో జేఎంఎం చేతులు కలిపిందని విమర్శించారు. బంగ్లాదేశీ, రోహింగ్యాలతో జేఎంఎం కుమ్మక్కైందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అడుగుజాడల్లో జేఎంఎం నడుస్తూ బుజ్జగింపు రాజకీయాలను ఒంటబట్టించుకుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ బాటలో నడిస్తే బుజ్జగింపు రాజకీయాలు అలవాటవుతాయని, దీంతో దళితులు, గిరిజనులు, బీసీలకు తీరని నష్టం వాటిల్లుతుందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. రాంచీలో ఆదివారం మోదీ పలు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కాంగ్రెస్ బాటలోనే పాలక జేఎంఎం అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు. జేఎంఎం ఐదేండ్ల పాలనలో జార?ండ్‌ను లూటీ చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఏ రంగాన్నీ వదలకుండా స్కామ్‌లతో రాష్ట్రాన్ని దోచేశారని మండిపడ్డారు. నీరు, అటవీ సంపద, భూములు ఇలా ప్రతిచోటా వనరులను దోచేశారని దుయ్యబట్టారు. జార?ండ్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుతీరగానే అవినీతి, కుంభకోణాలను వెలుగులోకి తెస్తామని అన్నారు. విచారణ చేపట్టి ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని మోదీ భరోసా ఇచ్చారు. 70 ఏండ్లు పైబడిన సీనియర్ సిటిజన్లందరికీ ఉచిత చికిత్స అందిస్తామని గ్యారంటీ ఇచ్చారు.

## కార్యకర్తలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ లోనే సాధ్యం

– పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్నవతెలంగాణ – కంఠేశ్వర్

కార్యకర్తకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ లోనే సాధ్యమని, ఎంతో గొప్ప పార్టీ అయిన కాంగ్రెస్ తనకు ఎన్నో అవకాశాలు ఇచ్చిందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ భవన్ ఆదివారం ఆయన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి పీసీసీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షి, సీఎం రేవంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు వీహెచ్ తదితరులు ప్రసంగించారు. మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గాంధీ భవన్ దేవాలయంతో సమానమని, తానెప్పటికీ కార్యకర్తనేనని, అందరిలో ఒకడిగా ఉంటూ పార్టీకి, ప్రభుత్వానికి వారధిలా పని చేస్తానని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత పార్టీదేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లో పవర్ సెంటర్ అంటూ ఏమీ ఉండదని, ఉన్నది ఒక్క రాహుల్ గాంధీ వద్దేనని అన్నారు. కాంగ్రెస్ లో నాయకత్వ లేమి లేదని, అందరూ సమర్థులేనని పేర్కొన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ భవన నిర్మిస్తామని, ఆయా ప్రాంతాల్లో మార్కెట్ ధరకు స్థలం ఇప్పించేలా సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఎంతో మంది పేదలు, నాయకులు, కార్యకర్తలు తమ పనులనిమిత్తం గాంధీభవన్ కు వస్తుంటారని, మంత్రులు విధిగా వారం రెండు రోజులు, సీఎం నెలలో రెండుసార్లు గాంధీ భవన్ కు రావాలని ఆయన కోరారు. చెరువులు, కుంటలను కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన హైడ్రా చారిత్రత్మకమని మహేశ్ కుమార్ గౌడ్ కొనియాడారు. బీఆర్ ఎస్ హయాంలో పదేళ్లలో చెరువులు, కుంటలు, వాగులను యథేచ్ఛగా ఆక్రమించారని విమర్శించారు.

# గెలుపు ఓటములపై ఎవరి అభిప్రాయం వారిది

**సంక్షేమ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయని**

**వైయస్సార్సీపి ప్రధాన ధ్యేయం**

**ప్రభుత్వ వ్యతిరేక విధానాలతోనే పోలింగ్ అధికశాతం**

**ఇలా ఎవరి అభిప్రాయాలు వారివి**






2024 సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో ఇటు ఎన్నికల కమిషన్ అటు ఓటర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈసారి ఎన్నికల కమిషన్ కట్టుదిట్టమైన ఏర్పాటు చేయడంతో ఓటర్లు కూడా ప్రశాంతంగా అధిక సంఖ్యలో తమ ఓటింగ్ను వినియోగించుకున్నారు ముఖ్యంగా నంద్యాల జిల్లాలో బనగానపల్లె నియోజకవర్గం సుమారు 83 శాతం ఓటింగ్ జరిగినట్టు ఎన్నికల అధికారులు తెలుపుతున్నారు. కాగా ఎన్నికల అయిపోయాక గెలుపు పైన ప్రతి ఒక్కరు దృష్టి సారించారు నలుగురు కూర్చున్న చోట ఒక్కొక్కరు ఒక్కొక్క అభిప్రాయాన్ని ఓటింగ్ సరళి పట్ల తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు బనగానపల్లె నియోజకవర్గం ఐదు మండలాలతో కలిపి ఉంది కొలిమిగుండ్ల అవుకు సంజామల కోవెలకుంట్ల బనగానపల్లె మండలాలతో కూడి ఉంది కాదా బనగానపల్లె మండలం మొదటి నుండి టిడిపి పార్టీకి కంచుకోట ఎక్కువగా 82 నుండి ఇప్పటివరకు ఎన్నికలను పరిశీలిస్తే బనగానపల్లె మండలం తెలుగుదేశం పార్టీకే కీలకం అయితే అవుకు మండలం ప్రధానంగా స్థానిక నాయకుల ఆధిపత్యంలో ఎన్నికలు జరిగేవి ఇక్కడ పార్టీలు ముఖ్యం కాదు వ్యక్తులే ముఖ్యం వారి కన్ను సన్నుల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది కాగా ఈసారి ఎన్నికలలో చెల్లా కుటుంబంలో చీలిక రావడంతో చెల్లా భాస్కర్ రెడ్డి బీసీ జనార్ధన్ రెడ్డి గెలుపుకు చేయూతనిచ్చారు కాగా చెన్నంపల్లి నుండి కాటిరెడ్డి మల్లికార్జున రెడ్డి ముందే బీసీ కి సపోర్ట్ చేశారు దీంతో చెన్నంపల్లి సంఘ పట్నం చెనుగొండ్ల కాశీపురం కొనుకుంట్ల వంటి గ్రామాలు టిడిపికి అనుకూలంగా నడుచుకున్నాయి కాగా కొండమీద ఉన్న గ్రామాలలో ఉప్పులపాడు జూనుంతల కొండనాయనపల్లె వంటి గ్రామాలలో కొద్ది వరకు ఎవరు ఓటు వారు వేసుకున్నప్పటికీ పదుల సంఖ్యలో వైఎస్ఆర్సిపి పార్టీకి అనుకూలంగా ఉన్నట్టు సమాచారం కాక ఈసారి కొలిమిగుండ్ల మండలము టిడిపి పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు సమాచారం గత ఎన్నికలలో ఇక్కడ తెలుగుదేశ పార్టీకి కొద్దిగా మైనస్ ఉన్నప్పటికీ ఈసారి ఎన్నికలలో సమానంగా ఓట్లు పడవచ్చని అనేది మేధావుల అభిప్రాయం అలాగే సంజామల మండలంలో పెండేకంటి వారసుడు కిరణ్ కుమార్ ఈసారి తెలుగుదేశం పార్టీ తరఫున కీలక బాధ్యతలు చేపట్టారు ముందే ఈ మండలంలో కొద్ది వరకు తెలుగుదేశానికి మంచి పట్టు ఉంది అయినా నాయకులు తక్కువగా ఉన్న ఓటర్లు మాత్రం తెలుగుదేశానికి అనుకూలంగా ఉన్నారనేది పదిమంది నోట వింటున్న మాట అలాగే కోవెలకుంట్ల మండలము అధిక సంఖ్యలో విద్యావంతులు ఉండడం ఏ పార్టీలో మేధావులు ఉన్నప్పటికీ ఓటర్లు మాత్రం యువత ముఖ్యంగా టిడిపి వైపే మొగ్గ చూపినట్టు తెలుస్తుంది అయితే నాయకులు వైఎస్ఆర్సిపి పార్టీ వైపు నడిచిన చివరకు ఓటర్లు మాత్రం రెండు పార్టీలకు అటు ఇటుగా నడుచుకుంటారని పెద్దగా మెజారిటీ చూపకపోయినా తక్కువ సంఖ్యలో టిడిపికి మెజార్టీ వస్తుందని అభిప్రాయం అయితే బనగానపల్లె మండలం ముస్లిం ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు అయితే కూటమి పార్టీలో తెలుగుదేశం జనసేన బిజెపి కలయిక ఉండడంతో బీజేపీ సిద్ధాంతాలు ముస్లింలకు నచ్చలేదని వారు ఎక్కువగా వైఎస్ఆర్సిపి పార్టీ వైపే ఓట్లు వేశారనేది పలువురి అభిప్రాయం కానీ ఈ ప్రాంతంలో అంత పెద్ద ప్రభావం లేదని బీసీ కుటుంబానికి కూడా ముస్లింలు తగు న్యాయం చేసి ఉంటారని అభిప్రాయం గ్రామీణ ప్రాంతాలలో మాత్రం ముఖ్యంగా బనగానపల్లె మండలంలోని గ్రామాలు ఈసారి కొద్దివరకు టిడిపికి మెజార్టీ వస్తుందని విశ్లేషకుల అభిప్రాయం ఏది ఏమైనా ఎన్నికలు ఓటర్ల మనోగతాన్ని ఎవరు అర్థం చేసుకోలేకపోతున్నారు తమ మనసులో మాట ఇతరులకు కూడా చెప్పలేకపోతున్నారు ఇరు పార్టీల వారు ఓటర్లకు తగు న్యాయం చేశారని ఎవరికి ఓటు వేయాలను అర్థం కాక కొందరు తమ ఇంటిలో నాలుగు ఓట్లు ఉంటే చెరొక రెండు ఓట్లు వేసినట్లు తెలుపుతున్నారు మనం ఎంత ఆలోచన చేసిన ప్రజల మనోగతం ఎవరికి అంతుపట్టడం లేదు చివరికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా మన సంక్షేమ పథకాలే మనల్ని గెలిపిస్తాయి అన్న ధీమా ఉంది అలాగే చంద్రబాబునాయుడు సైతం ఒక అడుగు ముందుకు వేసి ప్రభుత్వ వ్యతిరేక వల్లే అధిక శాతం ఓట్లు పోలయ్యాయి అని గెలుపు కూటమిదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు ఇలా ఎవరి వారి అభిప్రాయాలను తమ తెలుపుతున్నారు ఏదేమైనా ఓటర్లు తమ మనసులో మాట బ్యాలెట్ బాక్స్ లో దాచి పెట్టారు ఇప్పుడు వారి అభిప్రాయాన్ని నిక్కచ్చిగా ఎవరూ ఊహించలేరు ఏదేమైనా ఈసారి బనగానపల్లె నియోజకవర్గం ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ప్రజలలో మరింత చైతన్యం వచ్చిందని చెప్పవచ్చు.

**కాటసాని రామిరెడ్డి (వైయస్సార్సీపి పార్టీ) అభ్యర్థి**

2014లో జరిగిన సాధారణ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి చేతిలో కాటసాని రాంరెడ్డి ఓటమి చవిచూశారు తిరిగి ఎలాగైనా తన స్థానం సంపాదించుకోవాలని కాటసాని రామిరెడ్డి అహర్నిశలు కృషి చేశారు కృషి చేశారు తిరిగి 2019లో జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థిగా కాటసాని రామిరెడ్డి టిడిపి అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి పై విజయం సాధించారు అప్పటినుండి వైఎస్ఆర్ సంక్షేమ సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో అమలు చేస్తూ కాటసాని రామిరెడ్డి తనదైన శైలిలో ఒక మార్పు సంపాదించుకున్నాడు తిరిగి 2024 సాధారణ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి పై మరి ఎన్నికల బరిలో నిలిచి ఉన్నారు.

**బీసీ జనార్దన్ రెడ్డి (తెలుగుదేశం పార్టీ) అభ్యర్థి**

2014ు- 2019 మద్యకాలంలో బీసీ జనార్దన్ రెడ్డి బనగానపల్లె ఎమ్మెల్యేగా పనిచేశారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం బీసీ జనార్దన్ రెడ్డి సైతం విజయం సాధించడంతో తెలుగుదేశం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేశారు అయితే 2019లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాటసాని రాంరెడ్డి పై ఓటమి చెందారు తిరిగిఎలాగైనా పోయిన స్థానం సంపాదించుకోవాలని ఐదు సంవత్సరాల పాటు నియోజకవర్గంలోనే పర్యటించు ప్రతి ఇంటికి చిన్న పెద్ద కార్యక్రమానికి వెళ్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ 2024 లో జరుగుతున్న సాధారణ ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా తిరిగి కాటసాని రామిరెడ్డి పైనే పోటీ చేశారు అయితే ఎన్నికలు నువ్వా నేనా అన్న రీతిలో జరిగాయి జిల్లాలోనే అత్యధిక శాతం ఓట్లు కూడా అయ్యాయి మరి ఓటర్ అన్న ఎవరికి మద్దతు ఇచ్చారో ఎవరికి అర్థం కావడం లేదు ఎవరి రీతులో వాళ్ళు లెక్కలు వేసుకుంటూ కాలం గడుపుతున్నారు.

## 7 విద్యుత్ ద్విచక్ర వాహన కంపెనీలపై చర్యలు!




నిబంధనలకు అనుగుణంగా విద్యుత్ వాహనాలను తయారు చేయకుండానే ప్రోత్సాహకాలు పొందిన ఏడు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన కంపెనీలపై న్యాయపరంగా ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. విద్యుత్ వాహనాల తయారీ, వినియోగాన్ని వేగవంతం చేసే ఉద్దేశంతో ఫేమ్ 2 పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకంలోని నిబంధనల ప్రకారందేశీయంగా తయారైన విడిభాగాలతో విద్యుత్ వాహనాలను తయారు చేస్తేనే ప్రోత్సాహకాలు పొందేందుకు అర్హత ఉంటుంది. అయితే ఏడు ద్విచక్రవాహన తయారీ కంపెనీలు- హీరో ఎలక్ట్రిక్, ఓకినావా ఆటోటెక్, ఆంపియర్ ఈవీ, రివోల్ట్ మోటార్స్, బెన్లింగ్ ఇండియా, ఆమో మొబిలిటీ, లోహియా ఆటో- వాహనాల తయారీకి దిగుమతి చేసిన విడిభాగాలను ఉపయోగించినట్లుగా భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ దర్యాప్తులో తేలింది. దీంతో అవి ప్రోత్సాహకాలుగా పొందిన రూ.469 కోట్లను తిరిగి ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం వీటికి నోటీసులను పంపింది. అయితే రివోల్ట్ మోటార్క్ మాత్రమే చెల్లించేందుకు ముందుకొచ్చిందని, మిగతా కంపెనీల నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని ఆ అధికారి పేర్కొన్నారు. ఆ సంస్థలకు ఇచ్చిన గడువు ముగిసినందున.. వచ్చే వారంలో ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. 'చట్టపరంగా ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశాన్ని పరిశీలిస్తున్నాం' అని వెల్లడించారు.

## త్వరలో విద్యుత్ రహదార్లు!



తేలికపాటి వాణిజ్య డీజిల్ వాహనాలను, ఆటోలను విద్యుత్కు మార్చేందుకు(రిట్రోఫిట్మెంట్) గ్రీవ్స్ కాటన్ అనుబంధ సంస్థ గ్రీవ్స్ రిటైల్ ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా చేపట్టిన ప్రయోగాత్మక ప్రాజెక్టు విజయవంతం అయ్యిందని గ్రీవ్స్ ఈవీ రిటైల్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సీఈఓ నరసింహ జయకుమార్ 'ఈనాడు'తో అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్తో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఈ ప్రయోగం చేశామని వెల్లడించారు. ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని, మరికొన్ని అంశాలను పరిశీలించిన తర్వాత దీన్ని భారీ స్థాయిలో విస్తరించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యుత్ వాహనాల విభాగం వేగంగా పుంజుకుంటోందని ఈ సందర్భంగా వెల్లడించారు. ముఖ్యంగా కొత్తగా వస్తున్న త్రిచక్ర వాహనాల్లో 57 శాతం వరకూ విద్యుత్వే ఉంటున్నాయని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాల మార్కెట్ 4 శాతం వరకూ ఉందన్నారు. ప్రస్తుతం అధిక సంఖ్యలో ఉన్న పాత డీజిల్, పెట్రోలు వాహనాలను విద్యుత్ వాహనాలుగా మార్చేందుకు విస్తారమైన అవకాశాలున్నాయని, దీన్ని అందుకునేందుకు తాము ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. 'సంప్రదాయ ఇంజిన్, విద్యుత్ వాహనాలకు విడి భాగాలు అందించడంలో మాకున్న అనుభవం ఇందుకు తోడ్పడుతుంది. ప్రస్తుతం ఉన్న తేలికపాటి డీజిల్ వాహనాలను విద్యుత్కు మార్చుకోవడం చౌకగా ఉంటుంది. దీనికి రూ.75,000 వరకూ ఖర్చవుతుంది. ఈ మొత్తాన్ని రుణంగా అందించేందుకూ కొన్ని ఆర్థిక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం' అని పేర్కొన్నారు.

ఈవీలకు అన్ని సేవలూ..

వాణిజ్య వాహన విడిభాగాల మార్కెట్లో 40 శాతం వార్షిక వృద్ధి నమోదవుతోందని తెలిపారు. అసంఘటిత రంగం అధికంగా ఉన్న ఈ మార్కెట్ను సంఘటిత రంగం వైపు మళ్లించే లక్ష్యంతో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ద్విచక్ర, త్రిచక్ర వాహన మార్కెట్కు నాణ్యమైన విడి భాగాలను అందిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో 19 గ్రీవ్స్ కేర్ కేంద్రాలున్నాయని, త్వరలోనే వీటిని 100కు చేర్చాలనే లక్ష్యంతో ఉన్నట్లు వివరించారు. మెకానిక్లు నాణ్యమైన విడిభాగాలు వినియోగించేలా వారికి రివార్డు కార్యక్రమాలూ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇ-కామర్స్ అభివృద్ధి చెందుతుండటంతో నగరాల్లో విద్యుత్ వాహనాల ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. 'గ్రీవ్స్ ఆటోఈవీమార్ట్' కింద అన్ని మోడళ్ల ద్విచక్ర, త్రిచక్ర వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఇక్కడ ఈవీలకు సంబంధించిన అన్ని సేవలూ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

## అమెజాన్ కీలక నిర్ణయం



రూ.2,000 నోట్లను మార్చుకునేందుకు ఆర్బీఐ ఇచ్చిన గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబరు 19 నుంచి క్యాష్ ఆన్ డెలివరీ ల చెల్లింపులకు రూ.2,000 నోట్లను స్వీకరించబోమని స్పష్టం చేసింది. ఈ నోట్లను బ్యాంకుల్లో డిపాజిట్ చేయడం గానీ లేదా మార్చుకునేందుకుగానీ సెప్టెంబరు 30 వరకు సమయం ఉన్న విషయం తెలిసిందే. రూ.2,000 నోట్ల ను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్బీఐ మే నెలలో ప్రకటించిన విషయం తెలిసిందే. వాటిని బ్యాంకుల్లో మార్చుకునేందుకు సెప్టెంబరు 30 వరకు గడువు ఇచ్చింది.

## త్వరలో వాట్సాప్ చానల్స్




భారత్ సహా 150 దేశాల్లో త్వరలో వాట్సాప్ చానల్స్ అందుబాటులోకి తెస్తున్నామని మోటా సీఈవో మార్క్ జుకర్బర్గ్ ప్రకటించారు. వివిధ రంగాల్లో సెలబ్రిటీలు, ఇతర సంస్థల్ని ఫాలో అయ్యేవాళ్లకు ఈ వాట్సాప్ చానల్స్ సరికొత్త అనుభూతిని ఇవ్వబోతున్నాయని మోటా న్యూస్, అప్డేట్స్ను పంచుకోవటం ద్వారా వాట్సాప్ ఛానల్స్ను ప్రారంభిస్తున్నానని జుకర్ బర్గ్ ఓ ప్రకటన విడుదల చేశారు. త్వరలో ఈ చానల్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రసారం అవుతాయని, ఎవ్వరైనా తమ చానల్ను క్రియేట్ చేసుకోవచ్చునని జుకర్బర్గ్ తెలిపారు. ఫీడ్ బ్యాక్ అధారంగా మరిన్ని ఫీచర్స్ ఇందులో జోడిస్తామన్నారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ తన అధికారిక వాట్సాప్ చానల్ను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది.

## స్థిరమైన లాభాల కోసం..



దీర్ఘకాలంలో స్థిరమైన లాభాలు అందించే వ్యూహంతో 360 వన్ మ్యూచువల్ ఫండ్ (గతంలో ఐఐఎఫ్ఎల్ మ్యూచువల్ ఫండ్) కొత్తగా '360 వన్ బ్యాలెన్స్డ్ హైబ్రిడ్ ఫండ్' అనే పథకాన్ని తీసుకొచ్చింది. ఇది హైబ్రిడ్ తరగతికి చెందిన ఓపెన్ ఎండెడ్ పథకం. ఈ ఫండ్ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) ముగింపు తేదీ ఈ నెల 18. ఎన్ఎఫ్ఓలో కనీస పెట్టుబడి రూ.1,000. ఈక్విటీతోపాటు, రుణ పత్రాల్లో మదుపు చేయడం ద్వారా దీర్ఘకాలంలో అధిక లాభాలను ఆర్జించడం ఈ పథకం ప్రధాన మదుపు వ్యూహం. సాధారణ పరిస్థితుల్లో 40 శాతం నుంచి 60 శాతం వరకూ సొమ్మును ఈక్విటీ పెట్టుబడులకు ఈ పథకం కేటాయిస్తుంది. మిగిలిన సొమ్ము రుణ పత్రాల్లో ఉంటుంది. దీనివల్ల మదుపరులకు నష్టభయం తక్కువగా ఉండటంతోపాటు, మార్కెట్ పరిస్థితులతో సంబంధం లేకుండా స్థిరమైన లాభాలు ఆర్జించే అవకాశం లభిస్తుంది. నిఫ్టీ 50 హైబ్రిడ్ కాంపోజిట్ డెట్ 50:50 సూచీతో ఈ పథకం పనితీరును పోల్చి చూస్తారు. మయూర్ పటేల్ (ఈక్విటీ), మిలన్ మోదీ (డెట్) దీనికి ఫండ్ మేనేజర్లుగా వ్యవహరిస్తారు.

**వైవిధ్యమైన పథకాల్లో..** డీఎస్పీ మ్యూచువల్ ఫండ్ ఒక నూతన పథకాన్ని ఆవిష్కరించింది. డీఎస్పీ మల్టీ అసెట్ అలకేషన్ ఫండ్ అనే ఈ పథకం ఎన్ఎఫ్ఓ ముగింపు తేదీ ఈ నెల 21. ఎన్ఎఫ్ఓలో కనీసం రూ.100 పెట్టుబడిగా పెట్టాలి. ఇది ఓపెన్ ఎండెడ్ పథకం. దేశీయ ఈక్విటీతోపాటు, అంతర్జాతీయ కంపెనీల్లో, రుణ పత్రాలు, గోల్డ్ ఈటీఎఫ్, ఇతర కమొడిటీలు, ఈటీఎఫ్లు, ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ కమొడిటి డెరివేటివ్స్లో పెట్టుబడులు పెడుతుంది. పలు రకాలైన పెట్టుబడి సాధనాల్లో పెట్టుబడి అవకాశం ఉంటుంది కాబట్టి, రిస్కు కొంత తక్కువే అని చెప్పొచ్చు. అదే సమయంలో స్థిరమైన ప్రతిఫలం లభించే అవకాశం ఉంది. ఒకే రకమైన పెట్టుబడి సాధనాన్ని ఎంచుకుంటే అది ఏటా అధిక ప్రతిఫలాన్ని ఇవ్వకపోవచ్చు. ఒకసారి ఈక్విటీ పనితీరు బాగుంటే, మరోసారి రుణ పత్రాల్లో అధిక రాబడి వస్తుంది. కొన్నిసార్లు బంగారంపై లాభాలు ఎక్కువగా రావచ్చు. అందువల్ల ఈ పథకం అన్ని రకాలైన పెట్టుబడి సాధనాలతో పోర్ట్ఫోలియోను తయారు చేస్తుంది. ఈ పథకానికి అపర్ణ కార్నిక్, ప్రతీక్ నిగుడ్కర్ (ఈక్విటీ), సందీప్ యాదవ్ (డెట్), జే కొఠారి (విదేశీ పెట్టుబడులు), రవి గెహానీ (కమొడిటి) ఫండ్ మేనేజర్లుగా ఉంటారు.

## సకాలంలో ఫ్లాట్ అందించలేదా? మార్పులు నచ్చలేదా?

# అయితే రిఫండ్ కోరవచ్చు!



ముంబయిలో ఓ ప్రాజెక్టు లో ఫ్లాట్ కొన్న ముగ్గురికి రూ.33 కోట్లు రిఫండ్ చేయాలని ఇటీవల 'జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. దానిపై 12 శాతం వడ్డీని కూడా చెల్లించాలని డెవలపర్లను ఆదేశించింది. సకాలంలో ఫ్లాట్ను అందించడంలో విఫలమవడంతో పాటు సరైన అనుమతులు లేకుండానే ప్రాజెక్టును ప్రమోట్ చేయడమే ఇందుకు కారణం. గతంలో ఈ తరహా వివాదాలు తలెత్తినప్పుడు.. వినియోగదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేది. కానీ, 'స్థిరాస్తి నియంత్రణ చట్టం 2016' అమల్లోకి వచ్చిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. స్థిరాస్తి ప్రాజెక్టుల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెరిగింది. ఫ్లాట్లు కొనుగోలు చేసేవారికి పలు హక్కులు దఖలు పడ్డాయి.

### ఎప్పటికప్పుడు నిర్మాణ స్థితి తెలియజేయాలి..

రెరా ప్రకారం.. డెలవపర్లు ప్రతి దశలో ప్రాజెక్టు నిర్మాణ స్థితికి సంబంధించిన వివరాలను కొనుగోలుదారులకు తెలియజేయాలి. కొనుగోలు ఒప్పందం లేదా అలాట్మెంట్ లెటర్లో దీనికి సంబంధించి కచ్చితమైన సమాచారాన్ని పొందుపర్చాలి. ఒకవేళ నిర్మాణానికి సంబంధించిన షెడ్యూల్ను డెవలపర్ స్పష్టంగా పేర్కొనకపోతే.. కొనుగోలుదారులు 'బిల్డర్-బయ్యర్ అగ్రిమెంట్ 'పై సంతకం చేయొద్దని నిపుణులు సూచిస్తున్నారు. రెరా వెబ్సైట్ నుంచి కూడా నిర్మాణ షెడ్యూల్ను తీసుకోవచ్చు. దీని ఆధారంగా లోన్ తీసుకొని ఇల్లు కొనేవారు నిధుల మంజూరును.. నిర్మాణ దశలకు అనుసంధానం చేసుకునే వీలుంటుంది.

### పూర్తయితే ఇక స్వాధీనమే.

అగ్రిమెంట్లో పేర్కొన్న షెడ్యూల్ పూర్తయిన వెంటనే కొనుగోలుదారులు ఇంటిని తమ స్వాధీనంలోకి తీసుకునే హక్కు రెరాలో సెక్షన్ 19(3) కల్పిస్తోంది. అలాగే కామన్ ఏరియా.. బిల్డింగ్ అసోసియేషన్ పరిధిలోకి వెళ్లిపోతుంది. ఒకవేళ సకాలంలో నిర్మాణం పూర్తి చేయకుండా డెవలపర్ మధ్యలోనే ఎగవేతకు పాల్పడితే.. ఎలాంటి చర్యలు తీసుకునేందుకూ కొనుగోలుదారులకు హక్కు ఉందో బీబీఏలో స్పష్టంగా పేర్కొనాలి. దీనికి సంబంధించిన నిబంధనలు ఒప్పందంలో ఉన్నాయో లేదో ముందే చెక్ చేసుకోవాలి.

### రిఫండ్ అడగొచ్చు..

ఒకవేళ అగ్రిమెంట్లోని నిబంధనలను డెవలపర్ ఉల్లంఘించినట్లయితే.. అప్పటి వరకు చెల్లించిన మొత్తాన్ని రిఫండ్ కోరే హక్కు కొనుగోలుదారులకు లభిస్తుంది. ఈ విషయాన్ని రెరా చట్టంలోని సెక్షన్ 19(4) స్పష్టంగా తెలియజేస్తోంది. పైగా ఆలస్యమైన కాలానికి వడ్డీ కూడా డిమాండ్ చేసే హక్కు ఉంటుంది. ఒకవేళ ప్రాజెక్టులో మార్పుల కోసం కొనుగోలుదారుల వద్ద నుంచి డెవలపర్లు ముందే అనుమతి తీసుకున్నప్పటికీ.. జాప్యానికి పరిహారం అడిగే హక్కు మాత్రం పోదు. ఒకవేళ చేయబోయే మార్పుల వల్ల తమపై ప్రతికూల ప్రభావం పడుతుందని భావించినా.. రిఫండ్ కోరొచ్చు. మార్పుల కోసం ముందే అనుమతి ఇచ్చినట్లు డెవలపర్లు వాదించినా.. చేయబోయే మార్పులు, వాటి వల్ల పడే ప్రభావం గురించి తెలియదు కాబట్టి పరిహారం కోరే హక్కు ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. సకాలంలో ఆస్తిని అందించకపోతే.. డెవలపర్కు లీగల్ నోటీసులు ఇవ్వొచ్చు. దానికి సమాధానం ఇవ్వకుండా మరింత ఆలస్యం చేస్తే రెరా ప్రకారం.. ఒప్పందాన్ని రద్దు చేసి రిఫండ్ కోసం డిమాండ్ చేయొచ్చు.

### పత్రాలను కోరే హక్కుంది..

రెరాలోని సెక్షన్ 19(5) ప్రకారం.. కీలక పత్రాలన్నింటినీ కోరే హక్కు కొనుగోలుదారులకు ఉంటుంది. నిరభ్యంతర పత్రం, నిర్మాణానికి సంబంధించిన మ్యాపులు, ప్రాజెక్టు అనుమతి పత్రాలను అడిగి తీసుకోవచ్చు. నిర్మాణం ముందు చెప్పినట్లుగా జరగట్లేదని ఏ దశలోనైనా భావిస్తే సెక్షన్ 35 కింద కొనుగోలుదారులు మధ్యలో అభ్యంతరం చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో ఏవైనా పత్రాలు ఇవ్వడానికి డెవలపర్లు వెనకాడితే.. కొనుగోలుదారులు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాల్సిందే.మీ పన్ను రూ.10 వేలు దాటుతుందా? అడ్వాన్స్ ట్యాక్స్ చెల్లించాల్సిందే!

### ఈ పత్రాలు మర్చిపోవద్దు.

యూనిట్ బుకింగ్ ఫారం, అలాట్మెంట్ లెటర్, బీబీఏను కచ్చితంగా డెవలపర్ నుంచి కొనుగోలుదారులు తీసుకోవాలి.సేల్ డీడ్ను సంబంధిత అథారిటీ వద్ద నమోదు చేయించాలి.ఆస్తి స్వాధీన పత్రం, చెల్లింపు రశీదులన్నింటినీ సేకరించుకోవాలి.ప్రాజెక్టు పూర్తయిన తర్వాత సంబంధిత అధికారులు ఇచ్చే ధ్రువీకరణ పత్రాలు కూడా డెవలపర్ నుంచి తీసుకోవాలి.ఒకవేళ లోన్ తీసుకున్నట్లయితే బ్యాంకు నుంచి సంబంధిత పత్రాలు, మూడు పక్షాల మధ్య కుదిరిన ఒప్పంద పత్రాన్ని తీసుకోవాలి.

## హైదరాబాద్ కు మరో ఐటీ కంపెనీ

ప్రపంచవ్యాప్తంగా 32 వేలకు పైగా రెస్టారెంట్ల వ్యాపారానికి సాంకేతిక సహకారాన్ని అందిస్తున్న అమెరికాకు చెందిన ఇన్స్పైర్ బ్రాండ్స్ హైదరాబాద్లో తన సృజనాత్మక కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాన్ని తెలంగాణ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ ఇన్నోవేషన్ సెంటర్లో సేవలకు ఇప్పటికే 100 మందిని సంస్థ నియమించుకుంది. 2025 నాటికి 500 మంది నిపుణులను నియమించనున్నట్లు సంస్థ సీఈఓ పాల్బ్రౌన్ తెలిపారు. ఇన్స్పైర్ బ్రాండ్స్ సృజనాత్మక కేంద్రాన్ని హైదరాబాద్లో ప్రారంభించడం పట్ల మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సంస్థ అమెరికాకే చెందిన ఏఎన్ఎస్ఆర్ కంపెనీతో కలిసి బాస్కిన్%--%రాబిన్స్, బఫెలోవైల్డ్ వింగ్స్, డంకిన్ సహా పలు ప్రతిష్ఠాత్మక రెస్టారెంట్లకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందిస్తోంది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎస్ఆర్ సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ లలిత్ అహూజా, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కథ ముగిసినట్టేనా గ్రీవెన్స్ సెల్‌లో దరఖాస్తులు నిరుపయోగమైనట్టేనా



అధికారులు ముఖం చాటేస్తుండటంతో రైతుల్లో కలుగుతున్న అనుమానాలివి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మూడు విడతల్లో 3,442 మంది రైతులకు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ వర్తింపజేసింది. అర్హత ఉన్న సుమారు 26 వేల పైచిలుకు మందికి రుణమాఫీ కాలేదు. లబ్ధిపొందని రైతులు జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌లో దరఖాస్తులు చేసుకుంటే.. రుణమాఫీ పథకాన్ని తిరిగి వర్తింపజేస్తామని అధికారులు ఎంతో ఆర్భాటంగా చెప్పారు.అయితే గ్రీవెన్స్ సెల్‌లో దరఖాస్తు చేసుకున్నా.. ఫలితం లేకపోవడంతో అసలు రుణమాఫీ పొందాలంటే అర్హత ఏమిటనీ అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల వద్దకు వెళితే వారు ముఖం చాటేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణకు శ్రీకారం చుడుతామని హెచ్చరిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏడాదికి మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా 48, 072 మంది రైతులకు రైతుబంధు కింద రూ. 79.80 కోట్లు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 17కోట్లు మాత్రమే రుణమాఫీ చేసిందని రైతులు మండిపడుతున్నారు.

# బల్దియాలోనే ఉంటాం

### బదిలీ చేసినా..సీటు వదలని డిప్యూటీ కమిషనర్లు



బదిలీ చేసినా.. బల్దియాను వదలమంటున్నారు కొందరు డిప్యూటీ కమిషనర్లు. దాదాపు 20 రోజుల తర్వాత బదిలీపై బల్దియాకు వచ్చిన అధికారులకు ఎట్టకేలకు కమిషనర్ పోస్టింగ్‌లు ఇచ్చారు. అయితే ఒకరిద్దరి పోస్టింగ్‌లపై నేటికీ సస్పెన్స్ కొనసాగుతున్నది. జూబ్లీహిల్స్ సర్కిల్‌లో డిప్యూటీ కమిషనర్‌గా ఉన్న అధికారి ఇతర చోటకు బదిలీ అయ్యారు. ఆ పోస్టు భర్తీ చేయలేదు. అయితే ఆ సర్కిల్ బాధ్యతలను ఇతరులను అప్పగించినట్లు ఈ నెల 21న జరిపిన 25 మంది అధికారుల అంతర్గత బదిలీల జాబితాలోనూ పేర్కొనలేదు.సదరు డిప్యూటీ కమిషనర్‌కు మేయర్ అండదండలు ఉన్నాయని, ఆమె ప్రమేయంతోనే జూబ్లీహిల్స్‌లోనే కొనసాగేలా.. ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ తిరిగి ఇక్కడే పోస్టింగ్ తెచ్చుకునేలా ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జూబ్లీహిల్స్ డీసీ వ్యవహారం ఇలా ఉంటే.. సీడీఏ నుంచి జీహెచ్ఎంసీకి బదిలీ అయిన శ్రీధర్‌ను అక్కడి నుంచి అధికారులు రిలీవ్ చేయడం లేదు. సిద్దిపేటకు బదిలీ అయిన మరో డిప్యూటీ కమిషనర్ తిరిగి జీహెచ్ఎంసీకి వచ్చేలా పైరవీ చేస్తున్నట్లు ఉద్యోగుల్లో చర్చ జరుగుతున్నది.

## హోం శాఖను అప్రమత్తం చేసిన ఐటీ మంత్రిత్వ శాఖ




మెసేజింగ్ యాప్ టెలిగ్రాం సీఈవో పావెల్ దురోవ్‌ను ఫ్రాన్స్‌లో అదుపులోకి తీసుకోవడంతో ఐటీ మంత్రిత్వ శాఖ అప్రమత్తమైంది. భారత్‌లో టెలిగ్రాం యాప్ నిబంధనల ఉల్లంఘనలకు ఏమైనా పాల్పడిందా అనే కోణంలో దర్యాప్తు చేపట్టాలని హోంమంత్రిత్వ శాఖను ఐటీ మంత్రిత్వ శాఖ కోరింది. టెలిగ్రాంపై ఏమైనా ఫిర్యాదులుపెండింగ్‌లో ఉంటే భారత్‌లోనూ సదరు యాప్‌పై తగిన చర్యలు చేపట్టేందుకు ఐటీ మంత్రిత్వ శాఖ సన్నద్ధమైంది.ఫ్రాన్స్‌లో పావెల్ దురోవ్ అరెస్ట్ నేపథ్యంలో టెలిగ్రాంపై పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను పరిశీలించాలని, యాప్‌పై ఎలాంటి చర్యలు చేపట్టవచ్చని హోంమంత్రిత్వ శాఖను ఐటీ మంత్రిత్వ శాఖ కోరిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దోపిడీ,గ్యాంబ్లింగ్ వంటి కార్యకలాపాలకు టెలిగ్రాం యాప్ ప్లాట్‌ఫాంగా దుర్వినియోగంపై భారత ప్రభుత్వం నిర్దిష్టంగా టెలిగ్రాంపై విచారణ చేపట్టాలని యోచిస్తోందని మరో వార్తా కథనం వెల్లడించింది.కాగా, మెసేజింగ్ యాప్ టెలిగ్రాం సీఈవో పవెల్ దురోవ్‌ను ఫ్రాన్స్‌లోని లీ బగెట్ ఎయిర్‌పోర్ట్‌లో తన ప్రైవేట్ జెట్ నుంచి దిగిన వెంటనే అరెస్ట్ చేశారు. మెసేజింగ్ యాప్‌నకు జారీ చేసిన ఓ వారెంట్ కింద టెలిగ్రాం సీఈవోను ఫ్రాన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. టెలిగ్రాంపై నేర కార్యకలాపాలను నియంత్రించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆయన అరెస్ట్‌కు దారితీసిందని చెబుతున్నారు.టెలిగ్రాంను చట్టవిరుద్ధ కార్యకలాపాలకు వినియోగించుకునేందుకు నిరోధించేందుకు సరైన చర్యలు చేపట్టడంలో ఆయన విఫలమయ్యారని అధికారులు ఆరోపిస్తున్నారు. మరోవైపు ఈ ఆరోపణలను టెలిగ్రాం తోసిపుచ్చింది. సీఈవో తప్పించుకుని తిరగడం లేదని, ఆయన అదృశ్యం కాలేదని పేర్కొంది. మరోవైపు దురోవ్‌పై మోసం, డ్రగ్ ట్రాఫికింగ్, వ్యవస్థీకృత నేరం, ఉగ్రవాదానికి ఊతం సహా పలు ఆరోపణలు ఉన్నాయి. ఫ్రాన్స్ అధికారులు చేసిన ఆరోపణలన్నింటినీ టెలిగ్రాం కొట్టిపారేసింది.

## బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నా..

## ఈ నెల 30న చేరుతున్నా : చంపాయ్ సోరెన్




జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ నాయకుడు చంపాయ్ సోరెన్ సొంతపార్టీ పెడుతారా.. లేదంటే బీజేపీలో చేరుతారా..? అనే సందిగ్ధానికి తెరపడింది. తాను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నెల 30న బీజేపీలో చేరనున్నట్లు తెలిపారు. ఇదే విషయాన్ని జార?ండ్ బీజేపీ వ్యవహారాల ఇన్‌చార్జి, అసోం ముఖ్యమంత్రి హిమాంత బిశ్వశర్మ ముందుగానే ప్రకటించారు. చంపాయ్ సోరెన్ ఇప్పుడు స్వయంగా ధ్రువీకరించారు.'ఈ నెల 18న నేను ఢిల్లీకి వచ్చినప్పుడే నా స్థానం ఏమిటో స్పష్టం చేశాను. వాస్తవానికి ముందుగా నేను రాజకీయాల నుంచి తప్పుకోవాలని భావించాను. కానీ ప్రజలలో నాకున్న మద్దతు చూసి నిర్ణయం మార్చుకున్నా. బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నా' అని చంపాయ్ సోరెన్ చెప్పారు. ఈ నెల 30న మీరు బీజేపీలో చేరతారని వార్తలు వినిపిస్తున్నాయి, వాస్తవమేనా అన్న మీడియా ప్రశ్నకు చంపాయ్ సోరెన్ అవునని సమాధానం ఇచ్చారు.కాగా, జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ భూకుంభకోణం కేసులో అరెస్ట్ కావడంతో సీఎం పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో సీనియర్ నాయకుడు చంపాయ్ సోరెన్‌ను సీఎంగా నియమించారు. అయితే గత నెలలో ఆ కేసులో హేమంత్ సోరెన్‌కు బెయిల్ లభించడంతో జైలు నుంచి విడుదలయ్యారు. అనంతరం చంపాయ్ సోరెన్‌తో రాజీనామా చేయించి సీఎం పదవి చేపట్టారు. దాంతో తన నుంచి అవమానకరంగా సీఎం పదవి లాక్కున్నారని చంపాయ్ సోరెన్ మనస్తాపం చెందారు. ఈ నేపథ్యంలో తదనంతర పరిణామాలు చోటుచేసుకున్నాయి.

## సచివాలయం ముట్టడికి విద్యార్థుల పిలుపు కోల్‌కతాలో భారీగా మోహరించిన పోలీసులు




ఆర్‌జీ కార్ మెడికల్ వైద్య కళాశాలలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. కోల్‌కతా సహా అన్ని నగరాల్లో వైద్యులు, విద్యార్థి సంఘాలు నిరసన చేపడుతున్నారు. ఈ క్రమంలో ఈ ఘటనను నిరసిస్తూ విద్యార్థులు మంగళవారం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నగరంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమయ్యారు.విద్యార్థుల నిరసన నేపథ్యంలో బెంగాల్ ప్రభుత్వం అప్రమత్తమైంది. కోల్‌కతాలో పెద్ద ఎత్తున బలగాలను మోహరించింది. హౌరాలోని రాష్ట్ర సచివాలయం 'నబన్న అభిజన్ పరిసర ప్రాంతాల్లో మూడంచెల భద్రతను ఏర్పాటు చేసింది. సుమారు 6,000 మందికిపైగా పోలీసులు నగర వ్యాప్తంగా మోహరించారు. ఐజీ, డీఐజీ స్థాయిలోని 21 మంది పోలీసు అధికారులకు ప్రత్యేక భద్రత బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. విద్యార్థుల ర్యాలీ నేపథ్యంలో కోల్‌కతా పోలీసులు, హౌరా సిటీ పోలీసులతోపాటు భారీ రేడియో ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, క్విక్ రియాక్షన్ టీమ్‌లు, డ్రోన్‌లు, వాటర్ ఫిరంగులను ఆ ప్రాంతంలో మోహరించారు. అదేవిధంగా నబన్న పరిసరాల్లో 19 పాయింట్ల వద్ద బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఇతర కీలక ప్రదేశాల్లోనూ బారికేడ్లను ఏర్పాటు చేశారు.

# నిల్చోడానికీ తిప్పలే

### కిక్కిరిస్తున్న మెట్రో..అదనపు కోచ్‌ల ఊసెత్తని ఎల్అండ్‌టీ



హైదరాబాద్ మహానగరంలో మెట్రో రైలు సేవలు ప్రారంభమై ఆరేండ్లు దాటింది. ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రతి రోజూ 5లక్షలకు పైగా నగరవాసులు మెట్రోలో ప్రయాణిస్తున్నారు. 57 కోచ్‌లతో 69 కి.మీ మేర నడుస్తున్న మెట్రో రైళ్లలో కారిడార్-2 (జేబీఎస్-ఎంజీబీఎస్) మినహా మిగతా రెండు కారిడార్లలో రద్దీ అధికంగా ఉంటున్నది. కారిడార్-1(ఎల్బీనగర్-మియాపూర్), కారిడార్-3 ( నాగోల్-రాయదుర్గం)లో మెట్రో రైళ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి.కనీసం నిలబడేందుకూ చోటు ఉండటం లేదు. లోపలికి ఎక్కిన తర్వాత అటు ఇటు కదలడానికి కూడా అవకాశం లేనంతగా రద్దీ ఉంటున్నది. ఈ క్రమంలోనే కొన్ని నెలలుగా 3 కోచ్‌లు ఉన్న మెట్రో రైళ్ల బోగీలను ఆరుకు పెంచాలంటూ డిమాండ్ చేస్తున్నా ఎల్అండ్‌టీ పట్టించుకోవడం లేదు. ఏటా ప్రయాణికుల రద్దీ పెరుగుతున్నదే తప్ప.. ఎక్కడా తగ్గడం లేదు. భవిష్యత్‌లోనూ మరింత పెరిగే అవకాశం ఉంటుంది.అయినా అదనపు మెట్రో కోచ్‌ల విషయంలో ఎల్ అండ్ టీ మెట్రో రైలు సంస్థ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అదనపు కోచ్‌ల విషయంలో ఇప్పటి వరకు ఒక్క అడుగు ముందుకు వేయలేదు. కొత్త కోచ్‌ల కోసం ఆర్డర్లు ఇచ్చినా.. కొన్ని నెలల సమయం పడుతుంది. గతంలో సౌత్ కొరియా నుంచి కోచ్‌లను తెప్పించగా, అదనపు బోగీల కోసం మళ్లీ అక్కడి నుంచే తెప్పించే ప్రయత్నాలు చేస్తున్న దాఖలాలు మాత్రం కనిపించడం లేదు. కాగా, రద్దీగా ఉన్న మెట్రో రైళ్లలోనే ఇరుక్కొని ప్రయాణం చేయాల్సి వస్తోందంటూ సోషల్ మీడియా వేదికగా కొందరు ప్రయాణికులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఫొటోలతో సహా తరచూ పోస్టులు చేస్తున్నారు.అయినా ఎల్ అండ్ టీ మెట్రో అధికారులు అదనపు కోచ్‌లను తీసుకురావడంలో ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ సైతం ఈ విషయంలో ఎల్అండ్‌టీపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావడం లేదు. ఇదే పరిస్థితి ఉంటే తాము మెట్రో రైళ్లలో ప్రయాణం చేయడం అంటే నిత్యం నరకంగా భావించాల్సి ఉంటుందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మెట్రో ప్రయాణికుల డిమాండ్‌ను పరిగణలోకి తీసుకొని అదనపు మెట్రో కోచ్‌లను తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలంటున్నారు.

# దండుకోవడమేనా దండించడం రాదా

**అనుమతుల్లేకుండా ఆర్ఎంసీ నిర్వహణ**
**కేవలం నోటీసులతో సరిపెట్టిన గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధికారులు**
**చర్యలు తీసుకోవడంలో తాత్సారంపై విమర్శలు**
**పరిశీలించి చర్యలు తీసుకుంటాం**
**మున్సిపల్ కమిషనర్ స్వామి**

అంగబలం, అర్థ బలానికి, రాజకీయ ప్రాబల్యం తోడైతే అక్రమ వ్యాపారానికి అడ్డే ఉండదు. నిబంధనలను తోసిపుచ్చి, అనుమతుల అవసరం లేకుండా యథేచ్ఛగా నిర్మాణాలు చేపట్టవచ్చు. ఆపై వ్యాపారాలు చేసుకోవచ్చు. 'ఆమ్యామ్యాలు అందితే.. అది అక్రమమైనా సక్రమమే..' అన్న నానుడి గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అక్షరాలా రుజువు చేస్తున్నది.అనుమతుల్లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంసీని స్థాపించి, కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. పక్కనే ఉన్న జనరిక్ మందుల ఆర్ అండ్ డీ ల్యాబ్‌ల నిర్వాహకులు అక్రమమని ఎంత మొత్తుకున్నా అరణ్య రోదనే అవుతుంది.. తప్పా అధికారులు కేవలం నోటీసులకే పరిమితం అయ్యారు. బీజేపీకి చెందిన ఎంపీ కుమారుడి అండదండలు ఉండటంతోనే సదరు ఆర్ఎంసీపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**పక్కనే మందుల ఆర్ అండ్ డీ కేంద్రాలు**



బాస రేగడిలో కామాక్షి ఆర్ఎంసీ ఏర్పాటు చేసిన ప్రాంతానికి కేవలం 80 నుంచి 100 మీటర్ల దూరంలో జనరిక్ మందుల పరిశోధన, అభివృద్ధి కేంద్రాలు ఉన్నాయి. రెండు కంపెనీలు నాలుగైదేళ్ల నుంచి పని చేస్తుండగా మరో రెండు కేంద్రాలు పురోగతి దశలో ఉన్నాయి. నిబంధనల ప్రకారం, ఆస్పత్రులకు 500 మీటర్ల దూరంలో ఇలాంటి కంపెనీలు ఉండాలి. మందుల పరిశోధన, అభివృద్ధి కేంద్రాలు కూడా అదే కోవకు చెందినవని కంపెనీల నిర్వాహకులు చెబుతున్నారు. ఆర్ఎంసీ నుంచి వచ్చే దుమ్ముతో ల్యాబ్‌లో పరికరాలు సరిగా పని చేయకుండా ఫలితాలను తప్పుగా చూపే అవకాశం ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆర్ఎంసీని ఇక్కడి నుంచి తరలించాలని వారు అభ్యంతరం చెబుతున్నారు. హెచ్ఎండీఏ, సీఎంవో, మున్సిపాలిటీలకు ఫిర్యాదు చేశారు. హైకోర్టుకు కూడా వెళ్లారు. హైకోర్టు ఆదేశాల మేరకు హెచ్ఎండీఏ స్థానిక గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీకి చర్యలు తీసుకోవాలని సూచించింది. అయితే, మున్సిపాలిటీ నోటీసులు ఇవ్వడానికి మాత్రమే పరిమితమైందని, ఎలాంటి చర్య తీసుకోవడంలేదని ఆర్ అండ్ డీ కేంద్రాల నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. గతంలో ఇచ్చిన నోటీసుపై ఆర్ఎంసీ మే 27న స్టే తెచ్చుకుంది. స్టేకు ఇచ్చిన నాలుగు వారాల సమయం పూర్తయిపోయినా చర్య తీసుకోకపోవడంతో మళ్లీ నిర్వాహకులు న్యాయస్థానానికి వెళ్లారు.ఈ సారి పలుమార్లు కోర్టులో వాదోపవాదాలు జరిగాయి. జులై 31న జరిగిన వాదానల్లో మున్సిపాలిటీ జులై 30న నోటీసులు ఇచ్చామని, చర్యలు తీసుకుంటామని వివరించింది. కానీ ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కానీ రెడీమిక్స్ కంపెనీ మాత్రం నిర్మాణం పూర్తి చేసి, కార్యాకలాపాలను యథేచ్ఛగా కొనసాగిస్తుంది. కమిషనర్‌ను పలుమార్లు ఈ విషయమై కలిశామని, చర్యలు తీసుకోవడంలో తాత్సారం చేస్తున్నారని ఆర్ అండ్ డీల నిర్వాహకులు చెప్పారు. బాసరేగడిలో కామాక్షి ఆర్ఎంసీకి అనుమతులు లేవని ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయి. పరిశీలించి చర్యలు తీసుకుంటానని మున్సిపల్ కమిషనర్ స్వామి తెలిపారు.

## ఉచిత సేవకు వెలకట్టారు రూ.86.64 లక్షలు

# కాజేసేందుకు కాంగ్రెస్ నాయకుల పన్నాగం

**2022లో నిరుద్యోగులకు ఉచితంగాకోచింగ్ ఇచ్చిన శ్రీ గణేశ్ బిగ్ టైమ్స్ అకాడమీ**
**ఆ సేవకు నేడు రూ.86,64,800 నిధులు మంజూరు**
**తీర్మానం చేసిన బడంగ్‌పేట కౌన్సిల్**




'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అన్నట్టు కాంగ్రెస్ నాయకుల తీరు ఉంది. ప్రజా ప్రయోజనాలకు కేటాయించాల్సిన నిధులను గోల్‌మాల్ చేసి.. జేబులు నింపుకోవడానికి రెడీ అయ్యారు. అందులో భాగంగా ఉచిత సేవను కూడా వదలలేదు. గతంలో నిరుద్యోగులకు మూడు నెలలు ఉచితంగా కోచింగ్ ఇచ్చిన ఓ ఇనిస్టిట్యూట్ పేరుతో ఏకంగా రూ.86.64 లక్షలను కాజేసేందుకు పథకం రచించారు. దీనికి బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ ఈ నెల 16న జరిగిన కౌన్సిల్ సమావేశంలో తీర్మానం కూడా చేసింది.ఇప్పుడు ఈ తీర్మానం సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. గుట్టుగా ఈ నిధులను నొక్కెయ్యాలని చూసిన కాంగ్రెస్ నాయకుల వ్యవహారాన్ని 'నమస్తే తెలంగాణ' బట్టబయలు చేసింది. కేసీఆర్ సర్కార్‌లో నిరుద్యోగులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వడానికి ఆనాటి ఎమ్మెల్యేలు, మంత్రులు పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ముందుకొచ్చారు. ఇందుకు సంబంధించిన ఖర్చులను సైతం వారే భరించారు. ఈ హామీతో బడంగ్‌పేటలో 'శ్రీ గణేశ్ బిగ్ టైమ్స్' అకాడమీ ఉచితంగా కోచింగ్ ఇస్తున్నట్టు ముందుకొచ్చింది.ఈ మేరకు పేపర్ ప్రకటన కూడా ఇచ్చారు. అందులో భాగంగా జిల్లా గ్రంథాలయ కేంద్రంలో మూడు నెలలు ఉచితంగా కోచింగ్ కూడా అందించింది. ఇక్కడి వరకు బాగానే ఉంది.. అదే ఉచిత కోచింగ్ సేవకు ఇప్పుడు బడంగ్‌పేట కాంగ్రెస్ నాయకులు రూ. 86 లక్షలు వెలకట్టి నిధులను దారి తప్పించడానికి పూనుకోవడం విశేషం.

**ఓనర్‌కు తెలియకుండానే..!**

శ్రీ గణేశ్ బిగ్ టైమ్స్ అకాడమీ ఫౌండర్ శివ శంకర్‌కు కూడా తెలియకుండానే రూ.86.64 లక్షలు నొక్కేందుకు కౌన్సిల్ తీర్మానం చేయడం విశేషం. ఆ మూడు నెలల ఉచిత కోచింగ్‌కు 40 నుంచి 50 మంది నిరుద్యోగులు హాజరైనట్టు జిల్లా గ్రంథాలయంలో నమోదైంది. వీరి కోసం నలుగురు ఫ్యాకల్టీలు పనిచేశారు. ఇందుకు వారికి నెలకు రూ.15 నుంచి 20వేలు అనుకున్నా.. రూ. 2లక్షలు దాటదు. గతంలో 200 కుర్చీలను సైతం అకాడమీకి ఇచ్చినట్టు రికార్డులు ఉన్నాయి. మిగిలిన ఖర్చులు ఏమైనా ఉంటే మరో రూ.3 లక్షలు వేసుకున్నా.. రూ. 6 లక్షలకు మించదు. ఈ ఉచిత కోచింగ్ ఆరు నెలలు అనుకున్నా.. రూ.12 లక్షలకు మించదు. ఈ ఖర్చులకు సైతం అప్పట్లో ప్రజా ప్రతినిధులే సాయం అందించినట్టు కొంతమంది కార్పొరేటర్లు చెబుతున్నారు. ఇప్పుడు ఈ ఉచిత కోచింగ్‌ను బూచిగా చూపి శ్రీ గణేశ్ అకాడమీకి బడంగ్‌పేట కార్పొరేషన్ నిధులను కేటాయించడం ఏమిటని విమర్శలు వస్తున్నాయి.

**కౌన్సిల్ తీర్మానం ఇలా..!**

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఈ నెల 16న నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో.. "జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిరుద్యోగ పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించేందుకు ప్యాకేజీ పద్ధతి ద్వారా గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతితో నియమించుకున్న అనుభవజ్ఞులైన శ్రీగణేశ్ బిగ్ టైమ్స్ అకాడమీకి బిల్లు మొత్తం రూ.86,84,800 చెల్లించుటకు, గౌరవ మేయర్ గారు తీసుకున్న ముందస్తు అనుమతిని ధ్రువీకరించుటకు గాను గౌరవ కౌన్సిల్ వారి ముందు ఆమోద నిమిత్తం సమర్పించడమైనది.." అని ఎజెండాలోని 18వ అంశంలో పొందుపర్చారు.ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు: శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్ బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు. కౌన్సిల్ సమావేశంలో శ్రీగణేశ్ బిగ్ టైమ్స్ అకాడమీకి లక్షల్లో నిధులు కేటాయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశాను. కౌన్సిల్ సభ్యులు ఎవరూ పట్టించుకోవడంలేదు. రెండేండ్ల కిందట ప్రభుత్వం ఉచిత కోచింగ్ ఇస్తే మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఎందుకు నిధులు కేటాయించాలని తాను వాదించాను. ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడంపై అనేక అనుమానాలు ఉన్నాయి. మూడు నెలల కోచింగ్‌కు ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు కేటాయించడం ఎంత వరకు సమంజసం. ముమ్మాటికి ఇది నిధుల దుర్వినియోగమే. కౌన్సిల్‌లో ప్రస్తావన చేస్తే ఏదో కాకిలెక్కలు చెబుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు.అకాడమీకి నిధులు కేటాయించినట్లు సమాచారం లేదు: శివ శంకర్ నిర్వాహకుడు శ్రీగణేశ్ బిగ్ టైమ్స్ అకాడమీకి నిధులు కేటాయిస్తున్నట్లు తనకు ఎవరూ సమాచారమివ్వలేదు. గతంలో కోచింగ్‌కు అయిన నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. గతంలో ఉన్న కమిషనర్లు ఎవరూ పట్టించు కోలేదు. ఉచిత కోచింగ్ ఇచ్చావు కదా.. మరి డబ్బులు ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికీ ముగ్గురు కమిషనర్లు మారారు. ఎప్పుడు ఇస్తారో తెలియదు. ఎంత ఇస్తారో కూడా తెలియదు. ప్రాసెస్ చేస్తామన్నారు.

## విల్లాలపై వివరణ ఇవ్వండి చిత్రపురి కాలనీలో

# అక్రమ నిర్మాణాలకు హెచ్ఎండీఏ నోటీసులు

**నిబంధనలు అతిక్రమించారని విల్లాలకు హెచ్ఎండీఏ నోటీసులు**
**చిత్రపురి కాలనీలో 50కిపైగా విల్లాలు ఉన్నట్లు వెల్లడి**

నగరంలో అక్రమ నిర్మాణాలపై జరుగుతున్న కూల్చివేతల నేపథ్యంలో హెచ్ఎండీఏ ప్లానింగ్ విభాగం అధికారులు కీలక చర్యలు చేపట్టారు. తమ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించడంతోపాటు, నిబంధనలు అతిక్రమించిన ఇంటి యజమానులకు సైతం నోటీసులు జారీ చేస్తున్నారు. తాజాగా, చిత్రపురి కాలనీలో నిర్మించిన సుమారు 50కిపైగా విల్లాలకు స్థానిక మున్సిపల్ టౌన్ ప్లానింగ్ నోటీసులను అందించినట్లు తేలింది. అయితే నోటీసుల ప్రకారం గ్రౌండ్o1 విల్లాలకు అనుమతులు తీసుకుని, నిర్మాణాలను అందకు భిన్నంగా, అక్రమంగా మరో అంతస్తు విల్లాలను బిల్డర్లు నిర్మించినట్లు వెల్లడైంది. నిర్మాణంలో జరిగిన అవకతవకలను పట్టించుకోకపోవడంతోనే ఈ తరహా నిబంధనల అతిక్రమణ జరిగినట్లు తేలింది.



**చర్యలు తీసుకుంటారా?**

గచ్చిబౌలి, రాయదుర్గం వంటి ప్రధాన కేంద్రానికి సమీపంలో ఉండే సంపన్నుల విషయంలో హెచ్ఎండీఏ అధికారులు నోటీసులు అయితే జారీ చేశారు. కానీ తదుపరి ఏ విధమైన చర్యలు తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది. 15 రోజుల గడువులోగా నోటీసులకు వివరణ ఇవ్వాలని హెచ్ఎండీఏ ఆదేశించింది. ఈ మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులతో ఆయా భవన యజమానులకు సూచించినట్లు తేలింది. అయితే ఈ తరహా నిర్మాణాలు ఎన్ని ఉన్నాయనే అంశాన్ని కూడా తేల్చే క్రమంలో ఈ తరహా నోటీసుల ప్రక్రియకు తెరలేపినట్లుగా చర్చ నడుస్తోంది.

**హకీంపేట్ లే అవుట్‌లో మౌలిక వసతులు**

హెచ్ఎండీఏ పరిధిలో భూముల వేలానికి అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. వందల ఎకరాల్లో రెసిడెన్షియల్, కమర్షియల్ లే అవుట్లను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ క్రమంలో పెండింగ్‌లో ఉన్న లే అవుట్లపై దృష్టి పెట్టిన అధికారులు%ః% అందుకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నారు. వచ్చే ఏడాదిలోగా లే అవుట్లను అభివృద్ధి చేయనున్నారు.షేక్‌పేట్ మండలం హకీంపేట్ పరిధిలోని హుడా హైట్స్ లే అవుట్‌లో రోడ్లు, హద్దురాళ్లు, అంతర్గత రోడ్లతోపాటు, డ్రైనేజీ కోసం రూ. 1.2 కోట్లతో పనులు చేపట్టనున్నారు. హుడా హైట్స్ పేరిట 50 ఎకరాల విస్తీర్ణంలో 92 ప్లాట్లను డెవలప్ చేయగా, తాజాగా మూడు నెలల్లోగా నిర్మాణ పనులు పూర్తి చేసేలా పనులు చేపట్టనున్నారు. అందుకు అనుగుణంగా టెండర్ ప్రక్రియను హెచ్ఎండీఏ.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com